ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
అన్నమయ్య
జిల్లా వార్తలు
5
సోమవారం 1 జనవరి 2024

మదనపల్లెలో సాష్టాంగ నమస్కారాలు పెట్టి నిరసనలు తెలుపుతున్న అంగన్వాడీలు



సుండుపల్లెలో నిరసన తెలుపుతున్న అంగన్వాడీ కార్యకర్తలు



సమస్యలు పరిష్కరించాల్సిందే..

● ప్రభుత్వానికి అంగన్వాడీల అల్టిమేటం ● సమస్య తీరేంత వరకూ పోరాటం



రైల్వేకోడూరులో 20వ రోజు ఆకారంలో కూర్చుని నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్వాడీలు

రాయచోటి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): వేతనాలు పెంచడంతో పాటు న్యాయమైన తమ సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాల్సిందేనని అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు ఎన్నికలకు ముందు తెలంగాణా రాష్ట్రం కంటే వేయి రూపాయలు ఎక్కువగా జీతం ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పుడు మాట తప్పడం దారుణమన్నారు. 20 రోజులుగా తాము ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. అంగన్వాడీల సమ్మెను ప్రభుత్వం భగ్నం చేయాలని చూస్తోందని, సమస్యలు పరిష్కరించేంత వరకు తమ పోరాటం ఆగదని అంగన్వాడీలు పేర్కొన్నారు. ఆదివారం జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాజెక్టుల పరిధిలోనూ అంగన్వాడీలు ఆందోళనలు కొనసాగించారు. వాల్మీకిపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట ఆదివారం జరిగిన ఆందోళనలో సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వాణిశ్రీ మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించేంత వరకు ఉద్యమం ఆగదని హెచ్చరించారు. అంగన్వాడీలు కనీస డిమాండ్లను 20 రోజులుగా ప్రభుత్వానికి తెలిపేలా నిరసనలు వ్యక్తం చేస్తుంటే చీమ కుట్టినట్లు కూడా లేకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో యూనియన్ లీడర్లు చంద్రావతి, భూకైలేశ్వరి, ప్రసన్న, అమ్మాజీ, లక్ష్మి ప్రసన్న, నజీమున్నీషా, గులాబ్‌జాన్, నరసమ్మ, దేవసేన, రెడ్డిరాణి, వాల్మీకిపురం, కలికిరి, గుర్రంకొండ మండలాల అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు. రైల్వేకోడూరు ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీల ఆందోళనలు 20వ రోజుకు చేరుకున్నాయి. తమ డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకుండా మొండి వైఖరి అవలంభిస్తోందని భారీ ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ నాయకులు రాధా, లీల, దుర్గా, పద్మల ఆధ్వర్యంలో అంగన్వాడీలు పాల్గొన్నారు. మదనపల్లె ఐసీడీఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు ధర్నా నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు ధర్నాకు మద్దతుగా పాల్గొని సీఎం జగన్ మొండి వైఖరి విడాలని నినాదాలు చేశారు. అనంతరం మదనపల్లె రూరల్, అర్బన్ గ్రామ వార్డు సచివాలయాల్లో అంగన్వాడీలు వినతిపత్రాలు అందజేశారు. తంబళ్లపల్లె ఐసీడీఎస్ కార్యాలయం వద్ద ప్రాజెక్టు పరిధిలో తంబళ్లపల్లె, కురబలకోట, పెద్దమండెం మండలాలకు చెందిన అంగన్వాడీలు, హెల్పర్లు నిరవధిక సమ్మె చేశారు. సమ్మెలో అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకురాళ్లు కరుణశ్రీ, సులోచన, ఉమాదేవి, స్వరూపారాణి, శివమ్మ, గౌరీ తదితరులు పాల్గొన్నారు. బి.కొత్తకోట ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట అంగన్వాడీ కార్యకర్తలు ఆదివారం 20వ రోజు కూడా సమ్మె కొనసాగించారు. సమ్మెలో తమ సమస్యలు తీర్చకుండా సచివాలయ ఉద్యోగులతో అంగన్వాడీ కేంద్రాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించడం దుర్మార్గమని అంగన్వాడీ యూనియన్ లీడర్లు శ్రీనివాణి, కుమారి, ఈశ్వరి తదితరులు పేర్కొన్నారు. రాయచోటి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఆదివారం కలెక్టరేట్ వద్ద అంగన్వాడీలు ఆటాపాటా, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా తమ నిరసన తెలిపారు. అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భాగ్యలక్ష్మి, ప్రాజెక్టు అధ్యక్షురాలు సిద్దమ్మ మాట్లాడుతూ వేతనాల పెంపు, గ్రాట్యుటీ అమలు తదితర విషయాల్లో ప్రభుత్వం నోరు మెదపలేదన్నారు. జనవరి నుంచి పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. తమ ఆందోళనలకు రాజకీయ పార్టీలు, కార్మిక, ప్రజా సంఘాలు, లౌకిక ప్రజాతంత్ర వాదులు, ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ లీడర్లు విజయమ్మ, రామాంజులమ్మ, నాగమణి, అరుణ, మస్రూన్ బీ, సుమలత, వనజ, ప్రవీణ, రమీజా, ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాజంపేటలో భిక్షాటన చేస్తున్న మున్సిపల్ కార్మికులు



మున్సిపల్ కార్మికుల భిక్షాటన

● ఆరో రోజుకు చేరుకున్న ఆందోళన

రాజంపేట టౌన్, డిసెంబరు 31: తమ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మున్సిపల్ కార్మికులు రాజంపేటలో ఆదివారం భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలన్నారు. బెదిరింపులతో ఉద్యమాలను ఆపలేరని, కార్మికులకు న్యాయం చేస్తామని చెప్పి నట్టేట ముంచి ప్రభుత్వం బట్టలూడదీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మె మొదలై ఆరు రోజులు అవుతున్నా ఈ ప్రభుత్వంలో చలనం లేకపోవడం దారుణమన్నారు. కరోనా సమయంలో మున్సిపల్ కార్మికుల కాళ్లు కడగాలి, ఆ నీళ్ల నెత్తిన పోసుకోవాలన్న ప్రభుత్వ పెద్దలు నేడు మున్సిపల్ కార్మికుల పట్ల వ్యవహరిస్తున్న తీరు ఘోరంగా ఉందన్నారు. కొవిడ్-19లో తమ ప్రాణాలకు తెగించి తమ కుటుంబాన్ని, పిల్లలను వదిలేసి ప్రజా సేవ చేశామన్నారు. కార్మికులకు సీఎం ఇచ్చిన హామీలు నెరవేర్చమని అడుగుతున్నా పట్టించుకోవడం లేదని, తమ సమస్యలు పరిష్కారం కాకుండా సమ్మె విరమించేది లేదన్నారు. ప్రభుత్వం ఎటువంటి బెదిరింపులకు పాల్పడినా భయపడేది లేదని అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్వేలి రవికుమార్, మున్సిపాలిటీ అధ్యక్షుడు ఓబయ్య, రమణ, ప్రసాద్, సాలమ్మ, లక్ష్మిదేవి, బాలాజి తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న టీడీపీ నేత గంటా నరహరి



నేడు రాజంపేటలో అన్నక్యాంటీన్ ప్రారంభం

● నేడు 5 వేల మందికి భోజనాలు
● పెద్ద ఎత్తున చలువపందిళ్లు, బారికేడ్లు ఏర్పాటు
● ఏర్పాట్లను పరిశీలించిన టీడీపీ నేత గంటా నరహరి

రాజంపేట, డిసెంబరు 31 : రాజంపేటలో టీడీపీ నేత గంటా నరహరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న అన్న క్యాంటీన్‌ను జనవరి 1వ తేదీ సోమవారం ప్రారంభోత్సవానికి భారీ ఏర్పాట్లు చేశారు. ఆర్ఎస్ రోడ్డులోని ఎల్ఐసీ ఆఫీసు పక్కన సువిశాల మైదానంలో పెద్ద ఎత్తున చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. సుమారు 5 వేల మంది వస్తారని అందుకు తగ్గట్టు పది కౌంటర్లు ఏర్పాటు చేసి వాటికి బారికేడ్లు కట్టారు. ఏర్పాట్లను టీడీపీ నేత గంటా నరహరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి కార్యక్రమం విజయవంతం కావడానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా గంటా నరహరి మాట్లాడుతూ సోమవారం ఉదయం 11 గంటలకు ప్రారంభించే అన్న క్యాంటీన్‌కు అందరూ తరలిరావాలన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆశీస్సులతో ఏర్పాటు చేసే ఈ కార్యక్రమానికి అందరూ తమ బాధ్యతగా భావించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాజంపేట మండల టీడీపీ అధ్యక్షుడు గన్నె సుబ్బనరసయ్యనాయుడు, యువ నాయకుడు పిడికిటి సంతోశ్‌నాయుడు, సిద్దవటం నాయకులు, టీడీపీ జిల్లా కార్యదర్శి నాగమునిరెడ్డి, మైనారిటీ నాయకులు షేక్ మస్తాన్, షేక్ షాహిద్, ఈసాక్ తదితరులు పాల్గొన్నారు.



అన్న క్యాంటీన్ కోసం చేస్తున్న ఏర్పాట్లు

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం : తులసిరెడ్డి

వేంపల్లె, డిసెంబరు 31: వచ్చే ఎన్నికల్లో అటు కేంద్రం, ఇటురాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ రాష్ట్రమీడియా చైర్మన్ తులసిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం వేంపల్లెలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అన్ని విధాలా వైఫల్యం చెందిందన్నారు. రూ.115లక్షలు అప్పుచేసి దేశాన్ని అప్పుల భారత్ చేసిందన్నారు. నౌకా, విమానాశ్రయాలు, రైల్వేస్టేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థలు కారుచౌకగా అమ్మేస్తోందన్నారు. పెట్రో ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. పార్లమెంటును కాపాడలేని బీజేపీ ప్రభుత్వం దేశాన్ని ఏం కాపాడుతుందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ ఇవ్వకుండా బీజేపీ తీరని ద్రోహం చేసిందన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం అప్పుల కుప్ప అయిందన్నారు. ఎనిమిది లక్షలకోట్ల రూపాయల అప్పు చేసిందన్నారు. రాష్ట్రం మద్యాంధ్రప్రదేశ్‌గా, అవినీతి ఆంధ్రప్రదేశ్‌గా, అరాచక, డ్రగ్స్, గంజాయి, బూతుల ఆంధ్రప్రదేశ్‌గా తయారైందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో అటు కేంద్రం, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. మీడియా సమావేశంలో సుబ్రహ్మణ్యం, రామకృష్ణ, చెన్నకేశవ, నరసింహారెడ్డి, ఉత్తన్న, అమర్, బద్రి,రాఘవయ్య తదితర కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

పాడి అభివృద్ధే ధ్యేయం


రైతులకు కేక్ తినిపిస్తున్న ఏడీ వరప్రసాద్

చిట్వేలి, డిసెంబరు 31: మండలంలో పాడి అభివృద్ధే ధ్యేయంగా మొదటి ప్రాధాన్యం ఇస్తూ పశుపరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు చిట్వేలి ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ కె.డి.వరప్రసాద్ తెలియజేశారు. గోపాలమిత్ర వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ఆదివారం కె.కె.వడ్డిపల్లె పాడి రైతులు నిర్వహించిన నూతన సంవత్సరం వేడుకల్లో ఏ.డి.వరప్రసాద్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పాడి అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. అవసరమైన రైతులందరికీ పశు కిసాన్ క్రెడిట్ కార్డులు అందించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 2024లో పిరుదులు, ఎలికపాముల నివారణకు చర్యలు చేపట్టామన్నారు. గాలికుంటు వ్యాధి నివారణకు 2024 జనవరి 2 నుంచి జాతీయ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఏ.డి.వరప్రసాద్ తెలిపారు. మండల ఆదర్శపాడి రైతు పెంచలయ్య, పాలకేంద్రం శంకరయ్యలు కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డీఈఓ నాయక్, గోపాలమిత్రలు శివప్రసాద్, నరసింహులు, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత ప్రాంతాల్లో పర్యటించిన నాగోతు


పులపత్తూరులో ఇంటి నిర్మాణాలను పరిశీలిస్తున్న నాగోతు రమేశ్‌నాయుడు

రాజంపేట, డిసెంబరు 31: అన్నమయ్య ప్రాజెక్టు ముంపు బాధిత ప్రాంతాలైన పులపత్తూరు, తొగూరుపేట, మందపల్లె రామచంద్రాపురం ప్రాంతాల్లో బీజేపీ నేత నాగోతు రమేశ్‌నాయుడు ఆదివారం పర్యటించారు. బాధితుల ఇళ్లకు వెళ్లి వారి సాదకబాధలు అడిగి తెలుసుకున్నారు. వారి కోసం ఏర్పాటు చేస్తున్న ఇంటి నిర్మాణాలను, సంబంధిత కాలనీలను పరిశీలించారు. అక్కడ ఇళ్లు పూర్తి కాకపోవడం, ఇళ్లు, రోడ్లు ఇతర సమస్యలను పరిష్కరించకపోవడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక మేటలను తొలగించి వ్యవసాయ భూములను రైతులకు ఇవ్వడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. అన్నమయ్య డ్యాం తెగిపోయి రెండేళ్లు దాటినా ఇంత వరకు వారి సమస్యలు పరిష్కరించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిద్రమత్తునుంచి మేల్కొని వారి సమస్యలను పరిష్కరించి ఇళ్లు కట్టించి ఇవ్వాలని, రైతులకు భూములు అప్పగించాలని ఆయన కోరారు.

కన్నతల్లిని నడిరోడ్డుపై వదిలిన ప్రబుద్ధుడు

అక్కున చేర్చుకున్న వివేకానంద ఆశ్రమం


వృద్ధురాలిని తీసుకెళుతున్న ఆశ్రమ వాసులు

పోరుమామిళ్ల, డిసెంబరు 31: నవమాసాలు మోసి కని పెంచి ప్రయోజకుడిని చేస్తే ఆ తల్లిని వృద్ధాప్యంలో నడిరోడ్డుపై వదిలి వెళ్లాడు ఓ ప్రబుద్ధుడు. రంగసముద్రం వద్ద ఇటీవల 76 ఏళ్ల వయసు గల ధనలక్ష్మి అనే వృద్ధురాలిని కనకనకొడుకే రోడ్డుపై వదలివేశాడు. ఆమెకు శరీరమంతా గాయాలే. ఆ తల్లి గాయాలపైన పురుగులు స్వైర విహారం చేస్తున్నాయి. ఊరి బయట చలిగాలిలో పాతబస్టాప్‌లో వణుకుతూ బిక్కుబిక్కుమంటూ ఉండిపోయింది. అవ్వ దీనస్థితిని గమనించిన స్థానికులు వివేకానంద ఆశ్రమం వ్యవస్థాపకులకు అందించారు. విషయం తెలుసుకున్న వివేకానంద ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామక్రిష్ణారెడ్డి, రామతులసి ఆమెను ఆప్యాయంగా పలకరించగా తన సొంతూరు వేంపల్లె మండలమని, కుమారుడు బాగా స్థిరపడ్డాడని, కానీ నన్ను పట్టించుకోకుండా వదలేశాడని కన్నీళ్ల పర్యంతమైంది. దీంతో ఆ వృద్ధురాలిని తీసుకెళ్లి తమ సేవాశ్రమంలో చేర్పించారు.

ప్రజలకు సీఎం జగన్ భారమయ్యాడు

- వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధమయ్యారు : బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేష్‌రెడ్డి


విలేకరులతో మాట్లాడుతున్న డాక్టర్ రాజేష్‌రెడ్డి

జమ్మలమడుగు, డిసెంబరు 31: రాష్ట్రంలో ప్రజలకు సీఎం జగన్ పూర్తిగా భారం అయ్యాడని ఆ దిశగా ప్రజలు త్వరలో వచ్చే ఎన్నికల్లో ఇంటికి పంపేందుకు సిద్ధమయ్యారని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ సి.రాజేష్‌రెడ్డి ఘాటుగా విమర్శించారు. ఆదివారం జమ్మలమడుగు బీజేపీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ జగన్ తొందరగా ఇంటికిపోతే రాష్ట్రం అన్నివిధాలా బాగుపడుతుందన్నారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు నిధులు కేటాయిస్తే వైసీపీ ప్రభుత్వం చేసినట్లుగా ప్రకటనలు చేస్తుండడం వలన నియోజకవర్గంలో వికసిత భారత్‌లో భాగంగా సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కలిగించారన్నారు. ఆ సమావేశాల్లో అధికారులే బీజేపీ అందిస్తున్న నిధుల గురించి తెలియజేశారన్నారు. ఎంపీ అవినాష్‌రెడ్డికి సీబీఐ అంటే ఎందుకు భయపడుతున్నాడో వారు వచ్చేసరికి ఏదో ఒకసాకు చూపుతూ పారిపోతున్నాడన్నారు. ఆయనకు ఆఫీసు తెలియకపోతే తానైనా సీబీఐ కార్యాలయాన్ని చూపుతామన్నారు. ముఖ్యమంత్రి గోరంత ఇచ్చి కొండంత ప్రజల నుంచి దోపిడీ చేస్తున్నారన్నారు. ధరలు పెంచడం తప్ప ప్రజలకు ఏమి చేశారన్నారు. ముఖ్యమంత్రి ఇటీవల జిల్లాలో పర్యటించి అభివృద్ధి విషయంలో కానీ, నిధులు ప్రకటించకుండా నిరుద్యోగులు ఎదురుచూసే స్టీల్ ప్లాంట్ గురించి చెప్పకుండా వెళ్లిపోయారన్నారు. స్టీల్‌ప్లాంట్ విషయంలో జమ్మలమడుగు నియోజకవర్గ ప్రజలు, నిరుద్యోగులు సీఎంను నమ్మి మోసపోయారన్నారు. జగన్ ఉత్తిత్తి హామీలు ఇచ్చి నెరవేర్చకుండా ప్రజలను మళ్లీ మభ్యపెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొమ్మన విజయ్, బీజేపీ నేతలు కొండయ్య, గురుశేఖర్‌రెడ్డి, మహమ్మద్ రఫి, ఓబుళరెడ్డి, లక్ష్మీనారాయణ, మల్లేశ్వరి, బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్లను బాగుచేయలేని సీఎం ఎలా కాపాడతారు

గుంతలు పడి ప్రమాదాలు జరుగుతున్నా కోడూరు-తిరుపతి రోడ్డు పట్టించుకోని వైనం

రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పంతగాని డిమాండ్


రైల్వేకోడూరు-తిరుపతి ప్రధానదారిలో దెబ్బతిన్న రోడ్డుపై మాట్లాడుతున్న గ్రామస్తులు

రైల్వేకోడూరు, డిసెంబరు 31: రోడ్లను బాగుచేయని ముఖ్యమంత్రి ప్రజలను ఎలా కాపాడతార ని, రైల్వేకోడూరు-తిరుపతి ప్రధానదారిలో గుంతలు పడి ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోవడంలేదని రాష్ట్ర టీడీపీ సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్ తెలిపారు. ఆదివారం ఆయన రైల్వేకోడూరు-తిరుపతి ప్రధానదారిని పరిశీలించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ నిత్యం తిరుపతి నుంచి రైల్వేకోడూరుకు ప్రజాప్రతినిధి తిరుగుతున్నా రోడ్లను పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లు దెబ్బతిన్నాయన్నారు. ప్రస్తుతం గుంతలు పడి రోడ్డుపై మట్టి పోశారన్నారు. మట్టి ఎండిపోయి దుమ్ములేస్తోందన్నారు. యధావిధిగా గుంతలు ఉన్నాయన్నారు. గుంతల్లో ప్రయాణం చేయడం తో ప్రజలకు ఇబ్బందులు వస్తున్నాయని తెలిపా రు. మెడ, వెన్ను నొప్పులు వస్తున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో చాలా మంది క్షతగాత్రులుగా మిగిలిపోతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకుని రోడ్లను బాగు చేయాలని డిమాండ్ చేశారు.

ఆడుతూ... పాడుతూ....

20వ రోజు ఆటలతో అంగన్వాడీల నిరసన • అంగన్వాడీల ఆట, పాటల నిరసన • టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి మద్దతు



మైదుకూరులో జగన్ మాస్క్‌తో కబడ్డీ ఆడుతున్న అంగన్వాడీలు - బద్వేలులో మాట్లాడుతున్న పేర్ల పార్థసారధిరెడ్డి

జమ్మలమడుగు, డిసెంబరు31: అంగన్వాడీలు ఆడుతూ పాడుతూ నిరసలను వ్యక్తం చేశారు. జమ్మలమడుగులో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాల నిరసనలకు టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్ రెడ్డి సంపూర్ణ మద్దతు పలికారు. జమ్మలమడుగు ఐసీడీఎస్ కార్యాలయం ఎదురుగా చేస్తున్న అంగన్వాడీల సమ్మెకు 20వ రోజు ఆయన సందర్శించారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు రమణారెడ్డి, నాగేశ్వరరెడ్డి, రాయల్‌కిరణ్, సీపీఐ నాయకులు ప్రసాద్, సీఐటీయూ నాయకులు విజయ్, దాసు, నాగలక్ష్మి, నరసమ్మ, రామలక్ష్మి, భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

చాపాడులో....

చాపాడు, డిసెంబరు 31: తహసీల్దారు కార్యాలయం ఎదురుగా అంగన్వాడీ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. సీఎం జగన్ వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు.

గోవుకు వినతిపత్రం ఇచ్చి....

కొండాపురం, డిసెంబరు 31: మండల అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు ఆదివారం కొండాపురంలో తమ సమస్యలను గోవుకు వినతిపత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణ వారికి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ నేతలు తారాదేవి, జ్యోతి, పద్మ, శివపార్వతి, విజయలక్ష్మి, రామతులసి, స్వర్ణకుమారి, వెంకట సుబ్బమ్మ, వరలక్ష్మి, శిరీష పాల్గొన్నారు.

ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

బద్వేలు రూరల్, డిసెంబరు 31: జగన్ పాదయాత్రలో అంగన్వాడీలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకుని విశ్వసనీయత చూపించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పేర్ల పార్థసారధిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం సీడీపీఓ కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహిస్తున్న అంగన్వాడీలకు సంఘీభావం తెలిపారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయకుమార్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, గోపవరం మండల వ్యవసాయ కార్మిక సంఘం కన్వీనరు ఖదీరయ్య, అంగన్వాడీ నాయకురాళ్లు హసేనమ్మ, కళావతి, సుభాషిణి, సత్యవతి, రాధమ్మ పాల్గొన్నారు.

వైభవంగా ఆదిశంకరాచార్యుల విగ్రహ జలాధివాసం


ఆదిశంకరాచార్యుల విగ్రహన్ని జలాధివాసం చేస్తున్న బ్రాహ్మణులు

రైల్వేకోడూరు, డిసెంబరు 31: రైల్వేకోడూరు పంచాయతీ పరిధిలోని కొత్తకోడూరులో ఆదివారం ఆదిశంకరాచార్యుల విగ్రహ జలాధివాసం నిర్వహించారు. బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదిశంకరాచార్యుల మఠం నిర్మిస్తున్నారు. వేదపండితులు, అర్చకులు తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు చిందుకూరు నరసింహశర్మ మాట్లాడుతూ ఫిబ్రవరి 12, 13, 14 తేదీల్లో విగ్రహ ప్రతిష్ఠ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు పురిచర్ల ప్రసాద్, రాయిపెద్ది సతీష్, మధురభారతం సుబ్రహ్మణ్యం, పిడతల రామ్మోహన్, ప్రదీప్, నరసింహశర్మ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మెను విఫలం చేసే ప్రయత్నాలు విరమించుకోవాలి

పారిశుధ్య కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

ప్రొద్దుటూరు,డిసెంబరు 31: ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోగా సమ్మెను కుట్రపూరితంగా దెబ్బతీసే ప్రయత్నాలు చేయడం తగదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి మనోహర్ హెచ్చరించారు. ఆదివారం మునిసిపల్ కార్యాలయం వద్ద కనీస వేతనాలు 26వేలకు పెంచాలని కోరుతూ వారం రోజులుగా మున్సిపల్ కార్మికులు చేస్తున్నారు.ఆదివారం మోకాళ్లపై నిలబడి అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో సీఐటీయూ నేతలు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు చంటి,కార్యదర్శి సాల్మన్ గుర్రమ్మ సీతమ్మ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ కూతల్లో జగన్ పాటలు మాటలు

మైదుకూరు, డిసెంబరు 31: పనికి సమాన వేత నం కావాలంటూ అంగన్వాడీలు కబడ్డీ కూతల తో ఆటలాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు వినూత్నంగా మైదుకూరులో నిరసన వ్యక్తం చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ చేపట్టిన అంగన్‌వాడీ కార్యకర్తలు రోజూ తమదైన శైలిలో నిరసనలు వ్యక్తం చేస్తున్నారు.

పోరుమామిళ్లలో....

పోరుమామిళ్ల, డిసెంబరు 31: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యం లో తహసీల్దారు కార్యాలయం ఎదుటచేస్తున్న సమ్మె ఆదివారం కొనసాగింది. అంగన్వాడీలు చెట్టుకు ఉరి వేసుకుని నిరసన తెలిపారు. కార్య క్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు భైరవ ప్రసాద్ , ప్రాజెక్టు కార్యదర్శి మేరీ, జిల్లా కమిటీ సభ్యురాలు ఓబులాపురం విజయమ్మ, లక్ష్మీదేవి స్వాతి, ప్రభావతి, జమాలమ్మ, సుహాసిని, వినోదాదేవి, దస్తగిరమ్మ జ్యోతమ్మ, రేణుక పాల్గొన్నారు.


జమ్మలమడుగు ఐసీడీఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీలకు మద్దతుగా మాట్లాడుతున్న టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి

చోరీ కేసులో ఇద్దరి అరెస్టు

కొండాపురం, డిశంబరు 31: మండలంలో ఇటీవల రెండు చోట్ల జరిగిన చోరీ కేసులో పోలీసులు ఆదివారం ఇద్దరిని అరెస్టు చేశారు. కొండాపురం ఆర్అండ్‌బీ బంగళా వద్ద ఫర్నీచర్, సామగ్రి కొండాపురంలో బుజ్జికి చెందిన టిప్పర్ల బ్యాటరీలు, జాకీలు చోరికి గురయ్యాయి. ఈ నేపథ్యంలో మండలంలోని ఓబన్నపేటకు చెందిన హరీష్‌కుమార్, విజయకుమార్ వీటిని దొంగిలించినట్లు పోలీసులు గుర్తించారు. వీరిని అరెస్టు చేసి వారి నుంచి సామగ్రి మొత్తాన్ని రికవరీ చేసి, వీరిని కోర్టుకు హాజరు పరచనున్నట్లు ఎస్‌ఐ యోగీంద్ర తెలిపారు. తెలిపారు.

జువైనల్ హోంకు ఇద్దరి తరలింపు

చాపాడు, డిసెంబరు 31: దేవుని కడప వద్ద వాటర్‌గండికి చెందిన ఇద్దరిని ఆదివారం జువైనల్ హోంకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. విశ్వనాథపురం వద్ద ఉన్న అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో 13న బుధవారం హుండీలోని డబ్బు చోరీకి గురవగా వీరిని అరె స్టు చేసినట్లు తెలిపారు. పల్లవోలు వద్ద ఉన్న అంకాళమ్మ గుడి వద్ద గతనెల 30న శనివారం వీరు ఉండగా అరెస్టు చేశామన్నారు. వీరి నుంచి ఒక పల్సర్ మోటారుసైకిల్, రూ.లక్ష నగదు, స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మరొకరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితులను మైదుకూరు కోర్టులో హాజరుపరచగా కోర్టు వారు వారికి రిమాండ్ విధించగా కడప జువైనల్ హోంకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

సీపీఐ (ఎంఎల్)లో మహిళల చేరిక

రాయచోటిటౌన్, డిసెంబరు31: మున్సిపాలిటీ పరిధిలో రెండు వార్డులకు సంబంధించిన పలువురు మహిళలు ఆదివారం సీపీఐ (ఎంఎల్)లో చేరారు. అన్నమయ్య జిల్లా నేత మావులూరి విశ్వనాథ్ సమక్షంలో రమణమ్మ, మల్లమ్మ, సుజాత, రాణి, సావిత్రి, లక్ష్మి, పలువురు మహిళలు పార్టీలో చేరారు. దేశవ్యాప్తంగా సీపీఐ ఎంఎల్ ప్రజా సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. భవిష్యత్తులో లిబరేషన్ పార్టీ ప్రజా సమస్యల పరిస్కారంలో ప్రజలకు అండగా ఉంటుందన్నారు.

మహిళల చైతన్యం కోసమే నారీశక్తి సమ్మేళనం

గాలివీడు, డిసెంబరు 31: మహిళల చైతన్యం కోసమే నారీశక్తి సమ్మేళనం నిర్వహించామని బీజేపీ మీడియా జిల్లా అధికార ప్రతినిధి యర్నాగు భాస్కర్‌రెడ్డి, మండల బీజేపీ అధ్యక్షుడు గొల్లమిట్ట శ్రీనివాసులరెడ్డి, సంస్థ మహిళా ప్రతినిధులు పేర్కొన్నారు. ఆదివారం తిరుపతి తిరుచానూరులో జరిగిన నారీశక్తి సమ్మేళనానికి గాలివీడు నుంచి సుమారు 45 మంది మహిళలు తరలివెళ్లారు. వారు మాట్లాడుతూ తిరుచానూరులో ఆదివారం జరిగిన నారీ శక్తి సమ్మేళనంలో గాలివీడు నుంచి పాల్గొన్న మహిళలు ఆదర్శంగా నిలుస్తారన్నారు. భారతదేశ, భారతీయ స్త్రీ ఖ్యాతి దేదీప్యమానంగా వెలుగొందిందన్నారు. కార్యక్రమంలో మధుమతి, కవిత, యాదగిరి పవన్‌కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పంచాయతీరాజ్ సదస్సుకు తరలిరండి : సర్పంచుల సంఘం

రాయచోటిటౌన్, డిసెంబరు 31: విజయవాడ నగరంలో ఈ నెల 3న తాడేపల్లి సీకే కన్వెన్షన్ హాలులో జరగనున్న రాష్ట్ర స్థాయి పంచాయతీరాజ్ సదస్సుకు జిల్లాలోని సర్పంచులు, ఎంపీటీసీలు తరలిరావాలని సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి, పెమ్మాడపల్లి సర్పంచ్ పల్లపు వాసు పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన రాయచోటి పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో మాజీ సర్పంచ్ బస య్యతో కలిసి విలేకరులతో మాట్లాడారు.

న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి: డీఎస్పీ



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ ఎండీ షరీఫ్

కడప (క్రైం), డిసెంబరు 31: న్యూ ఇయర్ 2024 వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించు కోవాలని కడప డీఎస్పీ ఎండీ షరీఫ్ పేర్కొన్నారు. ఆదివారం తమ కార్యాలయంలో నిర్వహించిన పోలీసు అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన సీఐలు, ఎస్ఐలకు దిశ నిర్దేశం చేశారు. కడప నగరంలోని ప్రధాన కూడళ్లలో ప్రధానంగా యువత, మైనర్లు తమ మోటారు వాహనాలతో శబ్దకాలుష్య చేస్తూ బైక్ రేసులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఏడురోడ్ల కూడలి, వన్‌టౌన్ సర్కిల్, పాతబస్టాండు, కడప కోటిరెడ్డిసర్కిల్, ఆర్టీసీ బస్టాండు సర్కిల్, వైజంక్షన్, అప్సర, కృష్ణ, మహవీర్, రిమ్స్, ఐటీఐ సర్కిళ్ల నుంచి రాయచోటి రోడ్డు సర్కిల్ వరకు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్, మైనరు డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ రైడింగ్‌లకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో కడప వన్‌టౌన్ సీఐ సి.భాస్కర్‌రెడ్డి, టూటౌన్ సీఐ తబ్‌రీజ్, చిన్నచౌకు సీఐ నరసింహారెడ్డి, కడప రిమ్స్ సీఐ రామచంద్ర, కడప రూరల్ సీఐ శంకర్‌నాయక్, ఎస్ఐలు రవికుమార్, రామక్రిష్ణ పాల్గొన్నారు.

కాలేటివాగు నిండేదెన్నటికో..?

- 44 చెరువులకు సాగునీరు అందేనా ?
- మూడు నెలలకు లక్ష్యం నెరవేరేనా..!
- ఆందోళనలో ప్రజలు





కాలేటివాగు నుంచి వచ్చే నీరు చేరుకొనే మొరుగుల చెరువు, కాలేటివాగు ప్రాజెక్టు నుంచి లక్కిరెడ్డిపల్లె వరకు వచ్చిన పైపులైను

లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 31: వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన 2019లో ఉమ్మడి కడప జిల్లా గండికోట ప్రాజెక్టు నుంచి కెనాల్ ఏర్పాటు చేసి 2 వేల క్యూసెక్కుల నీటిని చక్రాయపేట మండలం కాలేటివాగు ప్రాజెక్టుకు నింపేందుకు ప్రతిపాదనలు పంపారు. కానీ ఆ పనులు పూర్తయ్యేలా కనిపించడం లేదు. ఈ కాలేటి వాగు ద్వారా 400 క్యూసెక్కుల నీటిని లక్కిరెడ్డిపల్లె, రామాపురం, గాలివీడు మండలాలకు సాగు నీరు అందించాలనుకున్నారు. కానీ మరో 3 నెలల్లో ఎన్నికలు ఉన్నా ఇంత వరకు పూర్తి కాలేదు. ఈ మూడు నెలల్లో రూ.178 కోట్లతో ప్రాజెక్టు పనులు జరిగేనా ! అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రస్తుతం చక్రాయపేట కాలేటివాగు ప్రాజెక్టు నుంచి పనులు ప్రారంభించి లక్కిరెడ్డిపల్లె వరకు పైపులైను పనులు జరిగాయి. అయితే లక్కిరెడ్డిపల్లె, రామాపురం మండలాలకు కాలేటివాగు ప్రాజెక్టు నుంచి ఈ రెండు మండలాల్లోని 44 చెరువులకు సాగు నీరు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఈ లక్ష్యం నెరవేరేది ఎన్నటికోనని ఈ రెండు మండలాల రైతులు ఎదురు చూస్తున్నారు. చక్రాయపేట మండలం నుంచి లక్కిరెడ్డిపల్లె మండలంలోని చంచర్లపల్లె మొరుగుల చెరువుకు 400 క్యూసెక్కుల నీరును పాళెం, చిన్నపోతుల ప్రాజెక్టుకు నింపి అందులో 300 క్యూసెక్కుల నీటిని మండలంలోని అన్ని చెరువులకు నీరు నింపి పెద్దచెరువుల నుంచి అలుగుల ద్వారా చిన్న చెరువులు, కుంటలకు అలుగుల ద్వారా మండలంలో 44 చెరువులకు నీరును నింపాలి. అయితే మండలంలో ఇంతవరకు కాలువ పనులు గానీ, పైపులైను పనులు ప్రారంభించలేదు. పనులకు మాత్రం ఓ ప్రైవేటు కంపెనీ టెండరు వేశారు. మండలంలో ఎక్కడి నుంచి ఎక్కడికి కాలువలు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలు ఇప్పటికి కనిపించలేదు. దీనికి తోడు 44 చెరువులకు గాను అందులో 20 చెరువులు పూర్తిగా శిథిలావస్థలో ఉన్నాయి. వాటిని మరమ్మతులు చేసి మొత్తం 44 చెరువులకు సాగునీరు అందించాలి. ఇదంతా ఎప్పటికి జరుగుతుందోనని రైతులు అనుకుంటున్నారు. అంతేకాకుండా రూ.178 కోట్లతో రెండు మండలాల్లో రైతుల వద్ద నుంచి భూములు కొనుగోలు చేయాలి.

ఇంత తతంగమున్నా మూడు నెలల్లో 44 చెరువులు మరమ్మతులు చేసి రైతుల వద్ద నుంచి భూములు కొనుగోలు చేసి, కాలువలు ఏర్పాటు చేసి నీరు అందించడం కలేనా అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా ప్రభుత్వం మూడు నెలల్లో ఇన్ని కోట్ల రూపాయల పనులు చేసి ఈ రెండు మండలాలకు కాలేటివాగు నీరు అందిస్తారో.. లేదో వేచి చూడాలి.



కాలువలో వేసిన పైపు

ఫిబ్రవరి నాటికి నీరు అందిస్తాం

- సారథి, డీఈ, ఇరిగేషన్

లక్కిరెడ్డిపల్లె, రామాపురం మండలాల్లో పనులు వేగవంతం చేసి ఫిబ్రవరి నాటికి కాలేటివాగు నీరు అందిస్తాం. త్వరలో నీరు అందించాలన్న లక్ష్యంతో పనులు చేపడుతున్నాం. దీనికి మైనర్ ఇరిగేషన్ వారి ఆధ్వర్యంలో పనులు వేగవంతం చేస్తాం.

బి.కొత్తకోట ఆర్టీసీ డిపోను వెంటనే పునఃప్రారంభించాలి

బి.కొత్తకోట, డిసెంబరు 31: లాభాల బాటలో నడుస్తున్న బి.కొత్త కోట ఆర్టీసీ డిపోను పునఃప్రారంభించాలని అఖిల పక్ష పార్టీల నేతలు డిమాండ్ చేశారు. నష్టాల సాకుతో మూసివేసి నేటికి 17 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రతి ఏటా నిర్వ హించే నిరసనలో భాగంగా టీడీపీ, సీపీఐ, కాంగ్రెస్, ఎమ్మార్పీ ఎస్, బాస్, ఏఐటీ యూసి తదితర పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక జ్యోతి చౌక్ నందు వినూత్న పద్ధతిలో 17 సంవత్సరాల వర్ధంతిని జరుపుకున్నారు. బి.కొత్తకోట డిపో మూసివేత సందర్భంగా ఆనాడు పలు రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు కలసి 15 రోజుల పాటు నిర్వహించిన ఆందోళన కార్యక్రమాలను ప్రదర్శించి, బస్సు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. బి.కొత్తకోట పట్టణానికి చీకటి రోజని తెలిసే విధంగా నల్ల జెండాలు, చొక్కాలను ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పద్మనాభం, ఎం. శంకర, రియాజ్, ఉత్తన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్, సీపీఐ నాయకులు అష్రఫ్‌అలీ, ఎస్. తంబయ్యశెట్టి, గంగులప్ప తదితరులు పాల్గొన్నారు.

బెదిరింపులతో ఉద్యమాన్ని ఆపలేరు

- మున్సిపల్ కార్మిక సంఘం నేతలు

కడప (ఎడ్యుకేషన్), డిసెంబరు 31: బెదిరింపులతో ఉద్యమాలను ఆపలేరని సీఐటీయూ నగర ప్రధాన కార్యదర్శి సుబ్బయ్య, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు సుంకర రవి పేర్కొన్నారు. కార్మికులకు న్యాయం చేస్తామని చెప్పి నట్టేట ముంచిన ప్రభుత్వం వారి బట్టలూడదీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం మున్సిపల్ కార్మికులు పాత మున్సిపల్ కార్యాలయం, కార్పొరేషన్ ఎదుట నిరసన తెలిపారు. ఆరవ రోజు అర్ధనగ్నంగా నిరసన చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ సమ్మె మొదలై ఆరు రోజులు అవుతున్నా ఈ ప్రభుత్వం చలనం లేకుండా పోయిందన్నారు. బాధ్యత కలిగిన మంత్రి ఆదిమూలపు సురేష్ నీరు గార్చే ప్రయత్నం మానుకోవాలని హితవు పలికారు. రాష్ట్రంలో సీఐటీయూ సంఘం మాత్రమే సమ్మె చేస్తుందనడం, అధికార వర్గం నుంచి బెదిరింపులకు పాల్పడడం, పోలీసులను మోహరింపజేయడం, ఇలాంటి చర్యలతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. ప్రభుత్వం ఎటువంటి బెదిరింపులకు పాల్పడినా భయపడేది లేదన్నారు.

అల్లర్లకు పాల్పడితే చర్యలు తప్పవు: ఎస్ఐ

చెన్నూరు, డిసెంబరు 31: కొత్త సంవత్సరమని ఆదివారం రాత్రి ఎవరైనా మద్యం సేవించి అల్లర్లకు పాల్పడినా, రోడ్లపై గొడవ చేసినా, త్రిబుల్ రైడింగ్ చేసినా చర్యలు తప్పవని ఎస్ఐ చిన్న పెద్దయ్య హెచ్చరించారు. చెన్నూరు కొత్తరోడ్డు ప్రాంతంలో అటు పాతబస్టాండు ప్రాంతంలో తిరుగుతూ యువకులను హెచ్చరించారు. ప్రజల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించినా, కొత్త సంవత్సరమని అల్లర్లు చేసినా వారిపై చర్యలు తప్పవన్నారు. రాత్రివేళ 10గంటలు దాటగానే రోడ్లపై ఎవరు మద్యం చేసి కనిపించినా సహించేది లేదన్నారు.

సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె ఆగదు

- 20వ రోజు సమ్మెలో ఆటా పాటా
- సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా నిరసన తెలిపిన అంగన్వాడీలు

రాయచోటిటౌన్, డిసెంబరు 31: సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె ఆపే ప్రసక్తే లేదని అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దొమ్మరాజు భాగ్యలక్ష్మి, ప్రాజెక్టు అధ్యక్షురాలు సిద్దమ్మలు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం రాయచోటిలోని కలెక్టరేట్ ఎదుట సాంస్కృతిక కార్యక్రమాలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీల సమ్మె 20వ రోజుకు చేరిందని, అయినా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేతనాల పెంపు, గ్రాట్యుటీ అమలు తదితర విషయాల్లో ప్రభుత్వం నోరు మెదప లేదన్నారు. గతంలో జరిగిన చర్చల్లో మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తామని అంగీకరించారు. అంగన్వాడీ గ్రేడ్-2 సూపర్‌వైజర్ 560 పోస్టులు ఇచ్చామని మంత్రి ఉషశ్రీ చరణ్ అబద్ధాలు ఆడుతున్నారన్నారు. తమ సమ్మెకు లబ్ధిదారుల నుంచి అపూర్వ మద్దతు లభిస్తోందని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలను తెరవాలని ప్రభుత్వం నాలుగు శాఖలకు తలకిందులుగా తపస్సు చేసిందన్నారు. 30న సచివాలయ కార్యాల యాలకు వెళ్లి సామూహిక వినతి పత్రాలు ఇచ్చి నట్లు చెప్పారు. అప్పటి సమస్యలు పరిష్కరించక పోతే జనవరి నుంచి పోరాటాన్ని ఉధృతం చేస్తా మని తెలిపారు. తమ ఆందోళనలకు రాజకీయ పార్టీలు, కార్మిక, ప్రజా సంఘాలు, లౌకిక ప్రజా తంత్ర వాదులు, ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ లీడర్లు విజయమ్మ, రామాంజులమ్మ, నాగమణి, అరుణ, మస్రూన్‌బీ, సుమలత, వనజ, ప్రవీణ, రమీజ, ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

సుండుపల్లె: అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడంలో భాగంగా ఆదివారం అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ నాగేశ్వరి, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు విశ్వనాధనాయక్‌ల ఆధ్వర్యంలో ఆటపాటలతో నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్లు సుండుపల్లె మండల కేంద్రంలోని దీక్షా శిబిరం వద్ద తమ సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తూ ఆటపాటలతో వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత 20 రోజులుగా అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు రోడ్లపైకి వచ్చి శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్న ఈ ప్రభుత్వంలో చలనం లేదన్నారు. అంగన్వాడీలు అడుగుతున్న న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్‌లో టీఏ, డీఏలతో పాటు సెంటర్ల అద్దెలు, కూరగాయల బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. అలాగే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, గ్రాడ్యుటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలకు పెంచాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ లీడర్లు రజిని, రామతులసమ్మ, విజయ, సంధ్య, రేణుక, అనురాధ, రమణకుమారి, తులసి, విజయకుమారి, స్వర్ణకుమారి, పద్మావతమ్మ తదితర అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రైల్వేకోడూరు: డిమాండ్లు పరిష్కారం కానంత వరకు పోరాటాలు ఆగవని రైల్వేకోడూరు అంగన్వాడీ సంఘం నాయకురాలు పద్మ తెలిపారు. ఆదివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయాల ఆవరణంలో అంగన్వాడీ నిరసనలు 20వ రోజుకు చేరుకున్న సందర్భంగా 20 ఆకారంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుండా మొండి వైఖరి అవలంబిస్తుందన్నారు. ప్రభుత్వంతో పలుమార్లు తమ నాయకులు చర్చలు నిర్వహించినా ఫలితం లేదన్నారు. వెంటనే ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ నాయకురాళ్లు లీలా, శిరీషా, దుర్గా, రాధ పాల్గొన్నారు.

చంద్రబాబు సీఎం అయితేనే సమగ్రాభివృద్ధి

- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, కడప ఇన్‌చార్జ్ మాధవీరెడ్డి



బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, మాధవీరెడ్డి

కడప(ఎడ్యుకేషన్), డిసెంబరు 31: చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తుకు గ్యారంటీ ఉంటుందని, అలాగే రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందుతుందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, కడప నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆర్.మాధవీరెడ్డి, జనసేన జిల్లా కన్వీనరు సుంకర శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం 4వ డివిజన్ బుడ్డాయపల్లె సాయికాలేజీ మెయిన్ రోడ్డు నుంచి టీడీపీ నాయకులు యాటగిరి రాంప్రసాద్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందించారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో అరాచకాలు, కబ్జాలు ఎక్కువయ్యాయని, వీటిని నియంత్రించాలంటే టీడీపీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు శివకొండారెడ్డి, ఆవుల వెంకటేశ్, ప్రసాద్‌రెడ్డి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఖాళీగా ఉన్న అధ్యాపక ఉద్యోగాలన్నీ భర్తీ చేయాలి



మాట్లాడుతున్న గంగా సురేష్

కడప(ఎడ్యుకేషన్), డిసెంబరు 31: రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులన్నీ భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సహాయ కరార్యదర్శి గంగాసురేష్ డిమాండ్ చేశారు .ఆదివారం కడప నగరం రారా గ్రంథాలయంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంటర్. డిగ్రీకళాశాలల అధ్యాపక ఉద్యోగాలకు కేవలం జూనియర్ లెక్చరర్లు 47, డిగ్రీలెక్చరర్ల పోస్టులు 240 భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేయడం అత్యంత దుర్మార్గమన్నారు. సీఎం జగన్ పిల్లలకు ఇచ్చే ఆస్తి ఏదైనా ఉందంటే అది కేవలం చదువు మాత్రమేనని చెబుతున్నారు కళాశాల లో అధ్యాపక ఉద్యోగాలు భర్తీ చేయడం లేదన్నారు. ఇంటర్, డిఈక్రళాశాలలో ఒప్పంద అధ్యాపకులు ఉన్నా అధ్యాపకుల కొరత ఉందన్నారు. తక్షణం రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు దస్తగిరి, నాయకులు శివనాగేంద్ర, నాగార్జున, చైతన్య, రాజేష్ పాల్గొన్నారు.

పాదయాత్రకు సంఘీభావం



వేంపల్లెలో ఉమాదేవి పాదయాత్రకు సంఘీభావంగా వెంటనడుస్తున్న ఇడుపులపాయ టీడీపీ నాయకులు

వేంపల్లె, డిసెంబరు 31: పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి సతీమణి కాంబల్లె మాజీ సర్పంచు భూమిరెడ్డి ఉమాదేవి ఆధ్వర్యంలో తిరుమలకు కాలినడకన పయనమయ్యారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలనేతలంపుతో పాదయాత్ర చేస్తున్నట్లు ఆమె తెలిపారు. మండలంలోని నందిపల్లె గ్రామ ప్రజలు ఆమెకు సంఘీభావం తెలిపారు. ఇడుపులపాయలో టీడీపీ నాయకులు పోతిరెడ్డి శివ, భానుకిరణ్, చెంర్రాయుడు తదితరులు సంఘీభావం తెలిపి పాదయాత్రలో వెంట నడిచారు.

హామీల అమలులో జగన్ విఫలం

మదనపల్లె టౌన్, డిసెంబరు 31: ఎన్నికల హామీల అమలులో సీఎం జగన్ 85శాతం విఫలమయ్యారని మదనపల్లె టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేశ్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో జగన్ ఎన్నికల వైఫల్యం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దొమ్మలపాటి మాట్లాడుతూ పాదయాత్రలో జగన్ ప్రజలకు తప్పుదోవ పట్టించేందుకు 730 హామీలు గుప్పించారన్నారు. వాటిలో 109 మాత్రమే అమలు చేశారని, మిగిలిన 85 శాతం విస్మరించారన్నారు. ప్రజలపై ఇంటిపన్నులు, చెత్తపన్నులు బాదుతూ దోచుకు తింటున్నారన్నారు. ప్రజలే జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపే రోజులు దగ్గరలోనే వున్నాయన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దొమ్మల పాటి యశశ్విరాజ్, చాణుక్యతేజ, తులసీధర్‌నాయుడు, బందార్ల రవి, చల్లా నరసింహులు, కె.శ్రీరామ్, పి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

సమ్మెకు సహకరించండి

మదనపల్లె, డిసెంబరు 31: మదనపల్లె మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు 3వతేదీ నుంచి సమ్మెలోకి వెళ్తున్న నేపథ్యంలో పట్టణ ప్రజలు సహకరించాలని యూనియన్ నేతలు కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి పురపాలిక కార్యాలయానికి ర్యాలీగా వెళ్లారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పిలుపు మేర కు నెల రోజులుగా పారిశుధ్య కాంట్రాక్టు కార్మికులు ఆందోళన చేపడుతున్నారు. సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని, కరోనాలో పనిచేసిన కార్మికు లను తిరిగీ విధుల్లోకి తీసుకోవాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వా లని, తదితర డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో యూనియన్ నాయకులు ఎస్.మ స్తాన్, సురేష్‌కుమార్, దేవా, తిరుమల, తదితరులు పాల్గొన్నారు.

దోపిడీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

- బీజేపీ రాష్ట్ర అధికారప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి

మదనపల్లె అర్బన్,డిసెంబరు 31: రాష్ట్రంలో దోపిడీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని బీజేపీ రాష్ట్ర అధికారప్రతినిధి జి.భానుప్రకాష్‌రెడ్డి అన్నా రు. ఆదివారం మదనపల్లెలో మీడియా సమావేశంలో ఆయన మాట్లా డుతూ సీఎం జగన్ ప్రతిపక్షాలను, మీడియాను కూడా వదలలేదని ఆరోపించారు. ఏపీలో ఐపీసి సెక్షన్లు పని చేయడంలేదని, వైసీపీ సెక్షన్లు మాత్రమే పని చేస్తున్నాయని ఎద్దేవా చేశారు. నాలుగున్నరేళ్ల కాలంలో రాష్ట్రానికి ఒక పరిశ్రమ వచ్చిందా, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు ఏమైనా కల్పించారా అని ఆయన ప్రశ్నించారు. జిల్లాఅధ్యక్షుడు సాయి లోకేష్ మాట్లాడుతూ బీజేపీ పాలనలో మోదీ ఆధ్వర్యంలో అనేక సంక్షే మ పథకాలుఅమలు చేశామన్నారు. గ్రామాలల్లో వికసిత్ సంకల్ప యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీకన్వీనర్ భగవాన్, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎల్లంపల్లె ప్రశాంత్, ఆకుల కృష్ణమూర్తి, మాజీ పట్టణ అధ్యక్షుడు బర్నేపల్లె రవికుమార్, ఎ.నాగరాజ, బండి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలు

పెద్దతిప్పసముద్రం డిసెంబర్ 31 : ప్రమాదవ శాత్తు ఇన్నోవా కారు బోల్తా పడి ఐదుగురికి గాయాలైన సంఘటన పీటీఎం మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు, బాధితులు అందించిన సమాచారం మేరకు అనంతపురం జిల్లా తనకల్లు మండలం చీకటిమానుపల్లెకు చెందిన కొందరు కర్ణాటక రాష్ట్రం బెంగళూరులోని ఓ ప్రైవేటు ఆసు పత్రిలో చికిత్స నిమిత్తం చీకటిమానుపల్లె గ్రామం నుంచి ఆదివారం ఉదయం బయలేదేరి వెళ్లి అక్కడ చికిత్స చేయించుకుని తిరుగు ప్రయాణంలో సొన్నువారిపల్లె క్రాస్ మలుపు వద్దకు కారు రాగానే ముందు చక్రం పంచరై బోల్తా పడింది. దీంతో అందులో ప్రయా ణిస్తున్న ఐదుమందికి గాయాలయ్యాయి. వారిలో ఆదినారాయణరెడ్డి (60), స్నేహా(31), కాంతమ్మ(40), ఈశ్వరరెడ్డి(50), శ్యామలమ్మ(45) లు స్వల్పంగా గాయపడ్డారు. అక్కడున్న స్థానికులు గమనించి 108కు సమాచారం అందించి గాయపడిన వారిని హుటాహుటిన బి.కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదంలో డ్రైవర్‌కు కూడా స్వల్ప గాయాలయ్యాయి.

ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్న జంబుగానిపల్లె వాసులు

పెద్దతిప్పసముద్రం డిసెంబరు 31: టి.సదుం పంచాయతీ జంబుగానిపల్లె సమీపంలో పాపాఘ్నీ నదిలో అక్రమంగా ఇసుకను తోడేస్తుండడంతో ఆదివారం జంబుగానిపల్లె వాసులు అడ్డుకుని పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గ్రామస్తులతో మాట్లాడారు. రెవెన్యూ అధికారులు మాత్రం అక్కడికి రాకపోవడంతో గ్రామస్థులు మాట్లాడుతూ ఇసుకను తరలిస్తే వాహనాలను అడ్డుకుంటామంటూ తెగేసి చెప్పారు. జంబుగానిపల్లె వాసులు ఈ నెల 25న ఇసుకను తరలించకుండా అడ్డుకుని నిరసన చేశారు. పోలీసులు వచ్చి ఇసుకను తోలకుండా కంపెనీ యాజమానులతో మాట్లాడి సర్దుబాటు చేసి ఐదు రోజులు మిన్నకుండి పోయారు. కాగా ఆదివారం మళ్లీ ఇసుకను తోడేస్తుండడంతో గ్రామస్థులు అడ్డుకున్నారు.

కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం

ములకలచెరువు, డిసెంబరు 31: ములకలచెరువు ఎస్ఈబీ స్టేషన్ పరిధిలోని పెద్దతిప్పసముద్రం మండలంలో ఆదివారం దాడులు నిర్వహించి కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ మల్లిక తెలిపారు. బి.కొత్తకోట - టి.సదుం రోడ్డులోని కాపుపల్లె క్రాస్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ వ్యక్తి ద్విచక్ర వాహనాన్ని వదిలి పరారైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనంలోని 40 కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అలాగే ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఉచిత బస్సు ప్రయాణాల ఆలోచన వద్దు..

రామసముద్రం, డిసెంబరు 31: మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలనే ప్రభుత్వ, ప్రతిపక్ష పార్టీల ఆలోచన మంచిది కాదని దీని వల్ల ఆటో డ్రైవర్లు జీవనోపాధి కోల్పోతారని ఆటో యూనియన్ నేతలు పేర్కొన్నారు. ఆమేరకు మదనపల్లె ఆట యూనియన్ ఆధ్వర్యంలో రామసముద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఆటో నడుపుతూ వేలాది మంది ఆటో డ్రైవర్లు జీవనం సాగిస్తున్నారని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తే ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోయి వేలాది కుటుంబాలు వీధిన పడతాయన్నారు. ప్రభుత్వం కానీ ప్రతిపక్ష పార్టీలు కానీ ఉచిత బస్సు ఆలోచన మానుకోవాలని, లేకపోతే రాబోయే ఎన్నికల్లో వారికి వ్యతిరేకంగా ఆటో యూనియన్ పనిచేస్తుందని హెచ్చరించా రు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు శ్రీరాములు, ఉపాధ్యక్షుడు గంగులప్ప, సెక్రటరీ రెడ్డిబాషా పాల్గొన్నారు.

గ్రంథాలయం తనిఖీ

పీలేరు, డిసెంబరు 31: పీలేరు గ్రంథాలయాన్ని ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్య క్షురాలు మధుబాల తనిఖీ చేశారు. 'చదవడం మాకిష్టం' కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.

గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలి

మదనపల్లె టౌన్, డిసెంబరు 31: క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలని ఇండియన్ యూనియన్ క్లబ్ అధ్యక్షుడు రాటకొండ బాబురెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఐయూసీ క్లబ్‌లో జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో టెన్నీస్ వెటరన్ క్రీడాకారుల టోర్నమెంట్ ఫైనల్స్ నిర్వహించారు. ఈ పోటీల్లో డబుల్స్ విభాగంలో వెంకటరమణారెడ్డి, జయ విన్నర్స్‌గా నిలవగా, డాక్టర్ రవికుమార్, కీర్తిరెడ్డిలు రన్నర్స్‌గా నిలిచారు. విజేతలకు జ్ఞానాంబిక కరస్పాండెంట్ ఆర్.గురుప్రసాద్ బహుమతులు అందజేశారు. దీంతో పాటు ట్రిపుల్ఐటీ విద్యార్థిని శ్రుతి టెన్నీస్‌లో రాణిస్తుండటంతో ఆమెకు కన్సోలేషన్ బహుమతి అందజేశారు. ఐయూసీ ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యం, గేమ్స్ సెక్రటరి విష్ణు పాల్గొన్నారు.















నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

ములకలచెరువు, డిసెంబరు 31: ములకలచెరువు సర్కిల్ పరిధిలోని ములకలచెరువు, తంబళ్ళపల్లె, పెద్దమండ్యం, పెద్దతిప్పసముద్రం మండలాల్లో నూతన సంవత్సరం సందర్భంగా ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ తమ్మిశెట్టి మధు హెచ్చరించారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ అతిగా మద్యం తాగి వాహనాలు నడపడం, ప్రధాన రహదారుల్లో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించడం, చేయకూడదన్నారు. ప్రజలకు ఇబ్బందికరంగా బహిరంగ ప్రదేశాల్లో కేకులు కట్ చేస్తూ అల్లరి చేయడం, కేకలు వేయవద్దన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. అలాగే ఎస్ఐ గాయత్రి మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకు పంపుతామన్నారు. నిబంధనలకు లోబడే నూతన సంవత్సర వేడుకలు చేసుకోవాలన్నారు.

గ్రంథాలయ పుస్తక డిపాజిట్ కేంద్రం

కలికిరి, డిసెంబరు 31: ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రంథాలయ పుస్తక డిపాజిట్ కేంద్రాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా గంథాలయ సంస్థ అధ్యక్షురాలు మధుబాల కోరారు. స్థానిక ఇందిరమ్మ కాలనీ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయ పుస్తకాలను అందుబాటులో ఉంచే డిపాజిట్ కేంద్రాన్ని ఆదివారం ఆమె ప్రారంభించారు. గ్రంథాలయ పఠనానికి కేటాయించిన పీరియడ్‌ను విద్యార్థులు పూర్తిగా పుస్తకాల పఠానానికే వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను డిపాజిట్ కేంద్రంలో విద్యార్థులకు అందుబాటులో ఉంచుతామన్నారు. జడ్పీటీసీ పద్మజ, గ్రంథాలయాధికారి విజయకుమార్, హెచ్ఎం సంపత్‌కుమార్, కేంద్ర నిర్వాహకురాలు శకుంతల పాల్గొన్నారు.



పేదరిక నిర్మూలనే ప్రధాని మోదీ లక్ష్యం

వాల్మీకిపురం, డిసెంబరు 31: పేదరిక నిర్మూలనే ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యమని బీజేపీ పీలేరు నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ పొత్తూరి శ్రీకాంత్ పేర్కొన్నారు. ఆదివారం వాల్మీకిపురంలో వికసిత్ భారత్ కార్యక్రమంలో , కేంద్ర ప్రభుత్వం నిరుపేదల కోసం అందిస్తున్న పథకాలను వివరించారు.

నేటి నుంచి అయోధ్య శ్రీరామ అక్షింతల పంపిణీ

కలికిరి, డిసెంబరు 31: అయోధ్య పూజిత శ్రీరామ అక్షింతలను సోమవారం నుంచి ఇంటింటికీ పంపిణీ చేయనున్నట్లు విశ్వ హిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి చింతపర్తి మహేష్ తెలిపారు. శుక్రవారంలోగా మండలంలోని అన్ని ఇళ్ళకు అక్షింతలను చేర్చే విధంగా కార్యచరణ సిద్ధం చేసినట్లు చెప్పారు. అక్షింతలతోపాటు కరపత్రం, చిత్రపటం కూడా అందజేస్తామ న్నారు. ప్రస్తుతం కలికిరి అయ్యప్పస్వామి ఆలయంలో నిత్య పూజలతో అక్షింతలను భద్రపరిచామన్నారు. శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో వీహెచ్‌పీ కార్యకర్తలు పంపిణీకి సిద్ధం చేశారన్నారు.

హామీల అమలులో జగన్ విఫలం

మదనపల్లె టౌన్, డిసెంబరు 31: ఎన్నికల హామీల అమలులో సీఎం జగన్ 85శాతం విఫలమయ్యారని మదనపల్లె టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేశ్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో జగన్ ఎన్నికల వైఫల్యం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దొమ్మలపాటి మాట్లాడుతూ పాదయాత్రలో జగన్ ప్రజలకు తప్పుదోవ పట్టించేందుకు 730 హామీలు గుప్పించారన్నారు. వాటిలో 109 మాత్రమే అమలు చేశారని, మిగిలిన 85శాతం విస్మరించారన్నారు. ప్రజలపై ఇంటిపన్నులు, చెత్తపన్నులు బాదుతూ దోచుకు తింటున్నారన్నారు. ప్రజలే జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపే రోజులు దగ్గరలోనే వున్నాయన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దొమ్మల పాటి యశశ్వీరాజ్, చాణుక్యతేజ, తులసీధర్‌నాయుడు, బందార్ల రవి, చల్లా నరసింహులు, కె.శ్రీరామ్, పి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

సమ్మెకు సహకరించండి

మదనపల్లె, డిసెంబరు 31: మదనపల్లె మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు 3వతేదీ నుంచి సమ్మెలోకి వెళ్తున్న నేపథ్యంలో పట్టణ ప్రజలు సహకరించాలని యూనియన్ నేతలు కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి పురపాలిక కార్యాలయానికి ర్యాలీగా వెళ్లారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పిలుపు మేర కు.నెల రోజులుగా పారిశుధ్య కాంట్రాక్టు కార్మికులు ఆందోళన చేపడుతున్నారు. సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని, కరోనాలో పనిచేసిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, తదితర డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో యూనియన్ నాయకులు ఎస్.మస్తాన్, సురేష్‌కుమార్, దేవా, తిరుమల, తదితరులు పాల్గొన్నారు.

దోపిడీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

● బీజేపీ రాష్ట్ర అధికారప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి

మదనపల్లె అర్బన్,డిసెంబరు 31: రాష్ట్రంలో దోపిడీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని బీజేపీ రాష్ట్ర అధికారప్రతినిధి జి.భానుప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం మదనపల్లెలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ ప్రతిపక్షాలను, మీడియాను కూడా వదలలేదని ఆరోపించారు. ఏపీలో ఐపీసి సెక్షన్లు పని చేయడంలేదని, వైసీపీ సెక్షన్లు మాత్రమే పని చేస్తున్నాయని ఎద్దేవా చేశారు. నాలుగన్నరేళ్ల కాలంలో రాష్ట్రానికి ఒక పరిశ్రమ వచ్చిందా, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు ఏమైనా కల్పించారా అని ఆయన ప్రశ్నించారు. జిల్లాఅధ్యక్షుడు సాయిలోకేష్ మాట్లాడుతూ బీజేపీ పాలనలో మోదీ ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలుఅమలు చేశామన్నారు. గ్రామాలల్లో వికసిత్ సంకల్ప యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీకన్వీనర్ భగవాన్, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎల్లంపల్లె ప్రశాంత్, ఆకుల కృష్ణమూర్తి, మాజీ పట్టణ అధ్యక్షుడు బర్నేపల్లె రవికుమార్, ఎ.నాగరాజ, బండి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలు

పెద్దతిప్పసముద్రం డిసెంబర్ 31 : ప్రమాదవ శాత్తు ఇన్నోవా కారు బోల్తా పడి ఐదుగురికి గాయాలైన సంఘటన పీటీఎం మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు, బాధితులు అందించిన సమాచారం మేరకు అనంతపురం జిల్లా తనకల్లు మండలం చీకటిమానుపల్లెకు చెందిన కొందరు కర్ణాటక రాష్ట్రం బెంగళూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చీకటిమానుపల్లె గ్రామం నుంచి ఆదివారం ఉదయం బయలేదేరి వెళ్లి అక్కడ చికిత్స చేయించుకుని తిరుగు ప్రయాణంలో సొన్నువారిపల్లె క్రాస్ మలుపు వద్దకు కారు రాగానే ముందు చక్రం పంచరై బోల్తా పడింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న ఐదుమందికి గాయాలయ్యాయి. వారిలో ఆదినారాయణరెడ్డి (60), స్నేహ(31), కాంతమ్మ(40), ఈశ్వరరెడ్డి(50), శ్యామలమ్మ(45)లు స్వల్పంగా గాయపడ్డారు. అక్కడున్న స్థానికులు గమనించి 108కు సమాచారం అందించి గాయపడిన వారిని హుటాహుటిన బి.కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదంలో డ్రైవర్‌కు కూడా స్వల్ప గాయాలయ్యాయి.

ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్న జంబుగానిపల్లె వాసులు

పెద్దతిప్పసముద్రం డిసెంబర్ 31 : టి.సదుం పంచాయతీ జంబుగానిపల్లె సమీపంలో పాపాఘ్నీ నదిలో అక్రమంగా ఇసుకను తోడేస్తుండడంతో ఆదివారం జంబుగానిపల్లె వాసులు అడ్డుకుని పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గ్రామస్తులతో మాట్లాడారు. రెవెన్యూ అధికారులు మాత్రం అక్కడికి రాకపోవడంతో గ్రామస్థులు మాట్లాడుతూ ఇసుకను తరలిస్తే వాహనాలను అడ్డుకుంటామంటూ తెగేసి చెప్పారు. జంబుగానిపల్లె వాసులు ఈ నెల 25న ఇసుకను తరలించకుండా అడ్డుకుని నిరసన చేశారు. పోలీసులు వచ్చి ఇసుకను తోలకుండా కంపెనీ యాజమానులతో మాట్లాడి సర్దుబాటు చేసి ఐదు రోజులు మిన్నకుండి పోయారు. కాగా ఆదివారం మళ్లీ ఇసుకను తోడేస్తుండడంతో గ్రామస్థులు అడ్డుకున్నారు.

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించబడు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవీటి

చంద్రబాబు సీఎం కావాలని హోమం

- కార్యక్రమానికి హాజరుకావాలంటూ ఆహ్వానం



హోమం పోస్టర్లను ఆవిష్కరిస్తున్న చంద్రబాబు, టీఎస్ఎన్వీ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కట్టా దొరస్వామినాయుడు

కురబలకోట, డిసెంబరు 31: త్వరలో జరుగనున్న ఎన్నికల్లో టీడీపీ అధినేత నారాచంద్రబాబునాయుడు సీఎం కావాలంటూ చండీ హోమం చేయనున్నట్లు టీఎస్ఎన్వీ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కట్టా దొరస్వామినాయుడు పేర్కొన్నారు. జనవరి 6, 7, 8 తేదీలలో మదనపల్లెలో చేపడుతున్నహోమానికి హాజరుకావాలంటూ చంద్రబాబునాయుడును దొరస్వామినాయుడు ఆహ్వానించారు. శ్రీ దశమహావిద్య సమేత మహారాజ శ్యామల చండీ హోమాన్ని భారీ ఎత్తున ప్రముఖ పండితులతో శాస్త్రోక్తంగా నిర్వహించడంతో పాటుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా హోమానికి సంబంధించి పోస్టర్లను చంద్రబాబు చేతుల మీదగా ఆయన ఆవిష్కరింపజేశారు. ఈ హోమానికి తరలివచ్చి విజయవంతం చేయాలని దొరస్వామి నాయుడు కోరారు.

సమస్యలు పరిష్కరించే దాకా ఉద్యమం

మదనపల్లె టౌన్, డిసెంబరు 31: నాలుగేళ్లుగా అడుగుతున్నాం..అంగన్వాడీల సమస్యలు పరిష్కరించే దాకా ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు వినూత్నంగా నిరసనలు తెలిపారు. 19 రోజులుగా సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, మదనపల్లె ప్రాజెక్టు పరిధిలోని మదనపల్లె, నిమ్మనపల్లె, రామసముద్రం, అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు. మదనపల్లె ఐసీడీఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు ధర్నా నిర్వహించారు. సీపీయం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు ధర్నాకు మద్దతుగా పాల్గొని నినాదాలు చేశారు. అనంతరం మదనపల్లె రూరల్, అర్బన్ గ్రామ వార్డు సచివాయాల్లో అంగన్వాడీలు వినతి పత్రాలు అందజేశారు.

వాల్మీకిపురంలో: అంగన్వాడీ కార్యకర్తల కనీస డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించేదాకా పోరాటం తప్పదని సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వాణిశ్రీ హెచ్చరించారు. ఆదివారం వాల్మీకిపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట అంగన్వాడీ కార్యకర్తలు నిర్వహిస్తున్న సమ్మెకు ఆమె మద్దతు తెలిపారు. గత 20 రోజులుగా అంగన్వాడీలు నిరసనలు చేస్తుంటే చీమ కుట్టినట్లు కూడా లేకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వం వాయిదాల పర్వం మానుకుని తక్షణం అంగన్వాడీల సమస్యలను గుర్తించాలని లేనిపక్షంలో ఆందోళనలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ లీడర్లు చంద్రావతి, భూకైలేశ్వరి, ప్రసన్న, అమ్మాజీ, లక్ష్మీప్రసన్న, నజీ మున్నీసా, గులాబ్‌జాన్, నరసమ్మ, దేవసేన, రెడ్డిరాణి, వాల్మీకి పురం, కలికిరి, గుర్రంకొండ మండలాల అంగన్వాడీలు పాల్గొన్నారు.

బి.కొత్తకోటలో: తమ డిమాండ్ల సాధన కోసం అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 20 వ రోజుకు చేరింది. ఆదివారం ఆయా కేంద్రాల వద్ద లబ్ధిదారులతో కలిసి నిరసన తెలియ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు ప్రత్యామ్నాయంగా సచివాలయ ఉద్యోగులచే అక్కడక్కడ అంగన్వాడీ కేంద్రాలు తెరచినా తల్లిదండ్రులు వారి పిల్లలను పంపలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు. అంగన్వాడీల సమ్మెలో భాగంగా ఆదివారం తంబళ్లపల్లె ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో తంబళ్లపల్లె, కురబలకోట, పెద్దమండెం మండలాలకు చెందిన అంగన్వాడీలు, హెల్పర్లు నిరవధిక సమ్మె చేశారు. ఈ సమ్మెలో అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకురాళ్లు కరుణశ్రీ, సులోచన, ఉమాదేవి, స్వరూపారాణి, శివమ్మ, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

జయచంద్రారెడ్డి సుడిగాలి పర్యటన

మదనపల్లె, డిసెంబరు 31: తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ నేత, ప్రముఖ పారిశ్రామిక వేత్త డి.జయచంద్రారెడ్డి సుడిగాలి పర్యటన చేస్తున్నారు. కొత్తగా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ఆయన..ఇటీవల టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు సమక్షంలో పార్టీలో చేరారు. అప్పటి నుంచి తంబళ్లపల్లె నియోజకర్గంలో పర్యటిస్తూ ముఖ్యనేతలను మర్యాద పూర్వకంగా కలుస్తున్నారు. ఇందులోభాగంగా ప్రస్తుత రాజకీయాలపై వారి సలహాలు, సూచనలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో ఆదివారం తంబళ్లపల్లె, కురబలకోట మండలాల్లోని వివిధ పార్టీల సీనియర్ నాయకులు, మాజీప్రజాప్రతినిధులను కలిశారు. అనంతరం పట్టణంలోని సొసైటీకాలనీలో నివాసం ఉంటున్న తంబళ్లపల్లె మాజీ ఎంపీపీ టీఎన్ ప్రమీలమ్మను కలిశారు. ఇందులోభాగంగా తనకు రాజకీయంగా సహాయ, సహకారాలు, సలహాలు, సూచనలు కావాలని జయచంద్రారెడ్డి కోరారు.

తంబళ్లపల్లెలో: రాబోయే ఎన్నికల్లో తంబళ్లపల్లె నియోజకవర్గంలో టీడీపీ విజయమే లక్ష్యంగా పనిచేద్దామని ప్రముఖ పారిశ్రామికవేత్త దాసరిపల్లి జయచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన తంబళ్లపల్లె మండలం రెడ్డికోటలో పర్యటించారు. ఈ సందర్భంగా రెడ్డికోట మాజీ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి రాజకీయ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తంబళ్లపల్లెలో టీడీపీ గెలుపునకు అందరూ సహకారం అందించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో అందరం కలసికట్టుగా పనిచేసి తంబళ్లపల్లెలో టీడీపీ జెండా రెపరెపలాడించి చంద్రబాబునాయుడుకు కానుకగా ఇద్దామన్నారు. కార్యక్రమంలో అంజనేయరెడ్డి, లోకనాథరెడ్డి, మస్తాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బి.కొత్తకోట ఆర్టీసీ డిపోను వెంటనే పునఃప్రారంభించాలి

బి.కొత్తకోట డిసెంబర్ 31 : లాభాల బాటలో నడుస్తున్న బి.కొత్తకోట ఆర్టీసీ డిపోను పునఃప్రారంభించాలని అఖిలపక్ష పార్టీల నేతలు డిమాండ్ చేశారు. నష్టాల సాకుతో మూసివేసి నేటికి 17 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రతి ఏటా నిర్వహించే నిరసనలో భాగంగా టీడీపీ, సీపీఐ, కాంగ్రెస్, ఎమ్మార్పీఎస్, బాస్, ఏఐటీయూసీ తదితర పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక జ్యోతి చౌక్ నందు వినూత్న పద్ధతిలో 17 సంవత్సరాల వర్ధంతిని జరుపుకున్నారు. బి.కొత్తకోట డిపో మూసివేత సందర్భంగా ఆనాడు పలు రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు కలసి 15 రోజుల పాటు నిర్వహించిన ఆందోళన కార్యక్రమాలను ప్రదర్శించి, బస్సు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బి.కొత్తకోట పట్టణానికి చీకటి రోజని తెలిసే విధంగా నల్ల జెండాలు, చొక్కాలను ధరించి నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు పద్మనాభం, ఎం. శంకర, రియాజ్, ఉత్తన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్, సీపీఐ నాయకులు అష్రఫ్‌అలీ, ఎస్. తంబయ్యశెట్టి, గంగులప్ప తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం

ములకలచెరువు, డిసెంబరు 31: ములకలచెరువు ఎస్ఈబీ స్టేషన్ పరిధిలోని పెద్దతిప్పసముద్రం మండలంలో ఆదివారం దాడులు నిర్వహించి కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ మల్లిక తెలిపారు. బి.కొత్తకోట - టి.సదుం రోడ్డులోని కాపుపల్లె క్రాస్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ వ్యక్తి ద్విచక్రవాహనాన్ని వదిలి పరారైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ద్విచక్రవాహనంలోని 40 కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అలాగే ద్విచక్రవాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.


న్యూఇయర్ వేడుకలు



మదనపల్లెఅర్బన్, డిసెంబరు 31: నూతన సంవత్సర 2024 వేడుకలకు స్వాగతం పలుకుతూ మదనపల్లె, పీలేరు ప్రాంతాల్లో సంబరాలతో సందడి సందడిగా జనం కేరింతలు కొట్టారు. 2023 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వా గతం పలుకుతూ యువత కేరింతలతో వేడుకలు జరుపుకుంది. ఆదివారం సాయంత్రం నుంచే ఆయా ప్రాంతాల్లో కేకులను కొనుగోలు చేసి అర్ధరాత్రి 12 గంటలకు కేక్‌లు కట్ చేసి న్యూఇయర్ వేడుకలు జరుపుకున్నారు. మదనపల్లె పట్టణంలో కేజీ నుంచి 10 కేజీల వరకు సాధారణ కేక్‌లు, కూల్ కేక్‌లు సిద్ధంచేయడంతో వాటి కొనుగోలుకు ప్రజలు ఆదివారం సాయంత్రం నుంచి బేకరీలకు క్యూకట్టారు. అలాగే బెంగూరు బస్టాండ్, చిత్తూరు బస్టాండ్ పరిసర ప్రాంతాలు పూలు, పండ్లు కొనుగోలే చేయడానికి జనం రావడంతో ఆప్రాంతాలు కిక్కిరిసి పోయాయి. ఇక నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని బర్మావీధిలోని షిర్డీ సాయిబాబ ఆలయం, నీరుగట్టువారిపల్లెలోని మంజునాథస్వామి అలయం, దేవళం వీధిలోని ప్రసన్న వేంకటరమణ స్వామి, వరాల ఆంజనేయ స్వామి ఆలయాలను నిర్వాహకులు ముస్తాబు చేశారు.

బి.కొత్తకోటలో: నూతన సంవత్సర వేడుకలు హార్సిలీ హిల్స్‌లో సంబరంగా జరుపుకున్నారు. పర్యాటకులు శనివారం నుంచే హార్సి లీహిల్స్‌కు చేరుకోవడంతో వేడుకలకు రెండు రోజుల ముందు నుంచే ఏర్పాట్లు పూర్తిచేసుకున్నారు. కాగా వేడుకల్లో నిబంధనలు తప్పని సరిగా పాటించాలని మదనపల్లె ఆర్డీవో మురళి, డీఎస్పీ కేశప్ప పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ1న హిల్స్‌పైకి ద్విచక్రవాహనాలకు అనుమతి లేదని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడానికి ఎటువంటి అనుమతులు లేవన్నారు. కొండపై సుమారు 50 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బి.కొత్తకోట తహసీల్దార్ రఫిక్ అహ్మద్, ట్రైనీ డీఎస్పీ ప్రశాంత్, టూరి జం మేనేజర్ సాల్వీన్‌రెడ్డి, వీఆర్‌వో నరేంద్ర, పంచాయతీ కార్యదర్శి శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి



ANDHRAJYOTHY
అన్నమయ్య
జిల్లా వార్తలు
1
సోమవారం 1 జనవరి 2024

ఎమ్మెల్యే X మున్సిపల్ చైర్‌పర్సన్



మదనపల్లె మున్సిపల్ కార్యాలయం

- పురపాలనలో మూడోసారి రద్దయిన సమావేశం

మదనపల్లె, డిసెంబరు 31: మదనపల్లె మున్సిపాలిటీలో ఎమ్మెల్యే ఎం.నవాజ్‌బాషా, చైర్‌పర్సన్ వి.మనూజ మధ్య విభేదాల నేపథ్యంలో మున్సిపల్ సాధారణ సమావేశం మరోసారి రద్దయింది. ఇప్పటికే గత ఏడాది మే, సెప్టెంబరు నెలలోనూ ఇదే పరిస్థితి ఏర్పడగా, తాజాగా డిసెంబరుతో కలిపి ముచ్చటగా మూడుసార్లు రద్దయినట్లయింది. ఇదిలా ఉండగా నవంబరు నాటి సమావేశం ఎన్నడూ లేనంతగా అధికార పార్టీ కౌన్సిలర్లే రెండు వర్గాలుగా విడిపోయినట్లుగా సాగింది. ఒకానొక దశలో చైర్‌పర్సన్‌ను మెజార్టీ కౌన్సిలర్లు నిలదీశారు. ముందు జరిగిన సమావేశంలో పాలకవర్గం ఆమోదం తెలిపిన అజెండాలోని అంశాలను డీసెంట్ పేరుతో మళ్లీ అజెండాతో కౌన్సిల్‌కు తీసుకురావడంపై వైస్‌చైర్మన్ జింకా వెంకటాచలపతి ఖండించారు. నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించారంటూ చైర్‌పర్సన్‌ను మెజార్టీ కౌన్సిలర్లు కూడా నిలదీశారు. ఆమె సమాధానం దాటవేసే ప్రయత్నం చేయడంతోపాటు తాజాగా కౌన్సిల్ తీసుకున్న నిర్ణయాన్ని ఇప్పటికిప్పుడే మినిట్స్ పుస్తకంలో రాయాలని పట్టుబట్టారు. అంతలోనే ఆమె కౌన్సిల్ సమావేశం నుంచి బయటకు వెళ్లిపోవడం, తర్వాత చైర్‌పర్సన్ గదిలోకి వెళ్లి తిరిగి నిలదీయడంతో పెద్ద వివాదమే ఏర్పడింది. ఆ విషయాన్ని పక్కన పెడితే, ఏడాది చివరి సమావేశం రద్దు కావడాన్ని కౌన్సిలర్లు జీర్ణించుకోలేక పోతున్నారు. వారిద్దరూ పంతాలు, పట్టింపులకు పోయి ఏకంగా సమావేశం జరగకుండా చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. దీనిని ఎవరూ బహిరంగంగా చెప్పలేకపోయినా..అధికారులు, పార్టీ నాయకుల మధ్య ప్రస్తావిస్తున్నారు. మున్సిపాలిటీ పాలన, అభివృద్ధి పనుల్లో ఎన్నో అంశాలపై చర్చ జరగాల్సి ఉండగా, ఆ అవకాశమే లేకుండా చేస్తున్నారని మండిపడుతున్నారు. మున్సిపల్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మూడు సమావేశాలు జరగకుండా రద్దయిన సందర్భాలు లేవని చెబుతున్నారు. మున్సిపాలనలో ఎమ్మెల్యే మితిమీరిన జోక్యం చేసుకుంటున్నారని, అజెండాలో తనను సంతకానికే పరిమితం చేశారని చైర్‌పర్సన్ ఆది నుంచీ అసంతృప్తిగా ఉన్నారు. ఇలా ఏడాది కాలంగా వీరి మధ్య అంతర్గత విభేదాలు, వివాదాలు జరుగుతున్నా.. గత ఏడాది మే నుంచి బహిర్గతం అయ్యాయి. అప్పటి నుంచి ఏదో రూపంలో జరుగుతున్నా..నవంబరు నెల సాధారణ సమావేశంతో మరింత ముదిరిపాకాన పడ్డాయి. అధికార పార్టీ కౌన్సిలర్లే రెండు వర్గాలుగా ఏర్పడి నీవెంతంటే నీవెంత అనే స్థాయికి వెళ్లాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని డిసెంబరు సమావేశం నిర్వహించకుండా జాగ్రత్త పడినట్లు చెబుతున్నారు. రాజకీయ నాయకుల మధ్య ఏర్పడిన విభేదాలతో మున్సిపాలిటీలో చిన్నస్థాయి ఉద్యోగి నుంచి కమిషనర్ వరకూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇందులో భాగంగానే కొత్తగా వచ్చిన డీఈతో పాటు ఇద్దరు ఏఈలు సెలవులో వెళ్లిపోవాల్సివచ్చింది. వారంతా ఇప్పటికీ సెలవులోనే కొనసాగుతున్నారు. యధావిధిగా అధికారులేమో డిసెంబరు నెలకు సంబంధించిన అజెండా సిద్ధం చేశారు. అజెండాకు ఫైనల్‌గా ఎమ్మెల్యే నుంచి ఆమోదం లభించిన తర్వాతే సంతకానికి చైర్‌పర్సన్‌కు వెళ్లి తర్వాత కౌన్సిల్‌కు వస్తుంది. స్థూలంగా ఇక్కడ జరుగుతున్న ప్రక్రియ ఇది. కాగా సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అధికార వైసీపీ..అభ్యర్థుల ఎంపికపై దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా స్థానిక ఎమ్మెల్యేను తాడేపల్లె ప్యాలెస్‌కు పిలిపించి టికెట్ అంశంపై సీఎం జగన్ చర్చించారు. అక్కడ ఏం జరిగిందో తెలీదు కానీ అప్పటి నుంచి ఎమ్మెల్యే నవాజ్‌బాషా స్థానికంగా అందుబాటులో లేరు. టికెట్ లేదని చెప్పడంతో తన ప్రయత్నాల్లో ఉన్నట్లు స్థానికంగా ప్రచారం సాగింది. ఈ క్రమంలో అజెండా తయారైనా ఆమోదం తెలపడానికి అందుబాటులో లేకపోవడంతో రద్దయినట్లు చెబుతుండగా, కొందరు మాత్రం నవంబరు నెలలో జరిగిన వివాదాన్ని దృష్టిలో పెట్టుకుని రద్దు చేసినట్లు మరికొందరు చెబుతున్నారు. ఏదీఏమైనా ఎమ్మెల్యే, చైర్‌పర్సన్ మధ్య వివాదం ముదిరి పాకాన పడుతోందన్న విషయం స్పష్టమవుతోంది. వచ్చే సాధారణ ఎన్నికల్లో ఈ ప్రభావం తీవ్రంగా ఉంటుందని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు.

చేనేత సమస్యలు తెలుసుకుంటున్న టీడీపీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రాజు



చేనేతల అభ్యున్నతికి టీడీపీ కృషి

- టీడీపీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రాజు

ఒంటిమిట్ట, డిసెంబరు 31: చేనేతల అభ్యున్నతికి టీడీపీ కృషి చేస్తుందని రాజంపేట పార్లమెంటు అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఒంటిమిట్ట, కొండమాచుపల్లె, సాలాబాదు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి చేనేతల సమస్యలను తెలుసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి చేనేత రంగాన్ని విస్మరించారని పలువురు చేనేతలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వచ్చేది టీడీపీ ప్రభుత్వమేనని చేనేతల సమస్యలన్నీ పరిష్కరిస్తామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. విభేదాలు వీడి టీడీపీ విజయం, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కోసం పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. మాజీ ఎంపీటీసీ ఓమినేని సుబ్బమ్మ, కొండమాచుపల్లె మాజీ సర్పంచ్ మావిళ్ల శ్రీహరి కలిసి టీడీపీ పార్టీ విజయాన్ని కృషి చేయాలని ఆయన సూచించారు.

అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థికసాయం

అనారోగ్యంతో బాధపడుతున్న మండలంలోని ముస్లిం సోదరులకు ఆర్థిక సాయం అందజేశారు. చెన్నైలో చికిత్స పొందుతున్న షాజహాన్ అనే బాలికకు 20 వేల రూపాయలు, షరీఫ్‌కు రూ.20 వేలు నగదును ఆయన అందజేశారు. ఆయన వెంట మామిళ్ల శ్రీహరి, సాదు శ్రీనివాసులు, కుమారి శివారెడ్డి, షేక్‌హుస్సేన్, శరత్‌రెడ్డి, మదుగుల నరసింహులు, పిచ్చిరెడ్డి, శేఖర్‌రెడ్డి, సుబ్రమణ్యంనాయుడు, సురేష్, హరినాథరెడ్డి, రాజు, వినోద్‌రెడ్డి, ముస్లిం మైనారిటీ నాయకుడు షఫీ, బొడిచెర్ల శ్రీను, కార్యకర్తలు ఉన్నారు.

ఉన్నాయంతే..

- జగన్ పాలనలో.. కార్పొరేషన్లు నిర్వీర్యం
- నిరుద్యోగులకు రుణాలు ఇవ్వక నిరుపయోగంగా..

(కడప - ఆంధ్రజ్యోతి): మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండరు విడుదల చేస్తామని ప్రతిపక్ష నేత హోదాలో జగన్ నిరుద్యోగులకు హామీ ఇచ్చారు. ఖాళీ ఉద్యోగాలన్నీ భర్తీ చేస్తానని... కేవలం సచివాలయ ఉద్యోగులను భర్తీ చేసి ఉద్యోగాలు ఇచ్చామంటూ గొప్పలు చెప్పుకుంటూపోతున్నారు. కనీసం ఉద్యోగాలు లేని నిరుద్యోగులకు గత ప్రభుత్వ హయాంలో ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్ల ద్వారా రుణాలు ఇచ్చేవారు. అయితే జగన్ వాటన్నింటికీ మంగళం పాడేశారు.

నాలుగేళ్ల క్రితం నిరుద్యోగులకు రుణాలు ఇచ్చేందుకు సందడిగా ఉండే కార్పొరేషన్లు నేడు ఉన్నాయంటే ఉన్నాయన్న చందంగా తయారయ్యాయి. ఒక విధంగా చెప్పాలంటే కార్పొరేషన్లను జగన్ నిరుపయోగం చేశారని నిరుద్యోగ యువత మండిపడుతోంది. డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగులకు చంద్రబాబు హయాం లో రూ.3 వేలు నిరుద్యోగ భృతి అందేది. దాన్ని అటకెక్కించారు. ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్ ద్వారా ప్రతి యేటా నిరుద్యోగులకు ఉపాధి కోసం వ్యక్తిగతంతో పాటు గ్రూపు రుణాలు ఇచ్చేవారు. ఇందులో 50 శాతం సబ్సిడీ ఉంటుంది. అంటే లక్ష రూపాయల యూనిట్‌కు రూ.50వేలు ప్రభుత్వ సబ్సిడీ అందిస్తే మిగతా సొమ్ము బ్యాంకు ద్వారా రుణం ఇప్పించేవారు. ఆ సొమ్ముతో ఏదొకటి ఉపాధికి అంగడి పెట్టుకునేవారు. బ్యాంకులో తీసుకున్న రుణాన్ని కంతుల వారీగా చెల్లించేవారు. ఇది గత ప్రభుత్వాల హయాం నుంచి అమలవుతుంది. ఏటా దరఖాస్తులు తీసుకుని రుణాలు ఇచ్చేవారు. చంద్రబాబు హయాంలో ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీల అభ్యున్నతి కోసం కార్పొరేషన్ ద్వారా రూ.లక్ష మొదలుకుని రూ.15లక్షల వరకు రుణాలు ఇచ్చేవారు. వాటితో స్థానికంగానే దుకాణాలు, జిరాక్స్, వెల్డింగ్ ఇతరత్రా ఏర్పాటు చేసుకుని జీవనోపాధి పొందడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించేవారు. యూనిట్ కాస్ట్ మేరకు సబ్సిడీతో రుణాలు ఇచ్చేవారు. ఎస్సీ, ఎస్టీలకైతే ఇన్నోవా కార్లను, కులవృత్తివారికి ఆధునిక పనిముట్లు అందించారు.

- 2016-17 ఆర్థిక సంవత్సరంలో చంద్రబాబు హయాంలో బీసీ కార్పొరేషన్ ద్వారా 2148 యూనిట్లు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 1592, ఎస్టీ ద్వారా 135, కాపు కార్పోరేషన్ ద్వారా 1846 యూనిట్లు కేటాయించింది. ఇందుకుగాను బీసీ కార్పోరేషన్‌కు రూ.35 కోట్లు, ఎస్సీ కార్పొరేషన్‌కు రూ.20.59 కోట్లు, ఎస్టీ కార్పొరేషన్‌కు రూ.1.70 కోట్లు, కాపు కార్పొరేషన్‌కు 18.65 కోట్లను సబ్సిడీగా కేటాయించింది. ఇంతే మొత్తాన్ని బ్యాంకు రుణం ఇచ్చేది. రూ.2లక్షలు రుణం తీసుకుంటే లక్ష ప్రభుత్వ సబ్సిడీ ఇస్తే మిగతా లక్ష బ్యాంకు ఇచ్చేది.
- 2018-19 ఆర్థిక సంవత్సరంలో చంద్రబాబు సర్కారు బడుగులకు పెద్దపీట వేసింది. 2018-19లో నాయీ బ్రాహ్మణులకు ఒక గ్రూపునకు రూ.15 లక్షలు కేటాయించింది. ఇందులో సబ్సిడీ 7.50 లక్షలు ఆ ఏడాది జిల్లాకు ప్రభుత్వం రూ.5 కోట్లు కేటాయించింది. రజకులకు 6 కోట్లు, వడ్డెరలకు రూ.3.50 కోట్లు, వాల్మీకి 3.50 కోట్లు, విశ్వబ్రాహ్మణులకు 3.50 కోట్లు, శాలివాహనులకు 3.50 కోట్లు, సగర ఉప్పర వర్గాలకు రూ.3కోట్లు, మేదరలకు రూ.3కోట్లు, క్రిష్ణబలిజలకు 3.50 కోట్లు, దూదేకులలకు రూ.2కోట్లు కేటాయించింది. ఎస్సీ ఎస్టీలకు సంబంధించి 22,500 మందికి సబ్సిడీ రుణాలు ఇచ్చారు. ఇందులో ఇన్నోవా వాహనాలు కూడా ఉన్నాయి. మొట్టమొదటిసారిగా ట్రాన్స్‌జెండర్లకు కూడా రుణాలు ఇచ్చారు. అప్పట్లో రూ.1.50 కోట్లు వారికి కేటాయించారు. సంచార జాతుల వారికి గత ప్రభుత్వాల్లో ఎలాంటి పథకాలు ఉండేవి కావు. వారు ఒక చోట నివాసం ఉండరు. అందుకే వారికి రేషన్‌కార్డులు కానీ, బ్యాంకు ఖాతాలు కానీ ఉండవు. బ్యాంకులు కూడా ఇలాంటి వారికి రుణాలు ఇచ్చేందుకు ఆసక్తి చూపించవు. అయితే చంద్రబాబు తొలిసారిగా రూ.8 కోట్లను సంచార జాతులకు అందించారు. బద్వేలు నియోజకవర్గంలోనే వీరికి 1.24 కోట్లు కేటాయించారు. మైనార్టీలకు దుకాన్ మకాన్ ద్వారా రూ.50వేలు అందించారు. బీసీ మహిళలకు మూడునెలల పాటు శిక్షణ ఇచ్చి రూ.5వేలు విలువ చేసే కుట్టుమిషన్లు అందించారు. ఇలాంటి పథకాలు అప్పట్లో అందేవి. అయితే ఒక్కఛాన్స్ అంటూ జగన్ అలవి కాని హామీలు ఇచ్చారు. చంద్రబాబు కన్నా మెరుగైన పథకాలు ఉంటాయని భావించి గంపగుత్తగా జగన్‌కు ఓట్లు వేశారు. జగన్ సీఎం పీఠం ఎక్కాక నిరుద్యోగులకు సున్నం పెట్టారు.

న్యూ ఇయర్ జోష్..

2024 Happy New Year

- సందడిగా మారిన మార్కెట్లు
- భారీగా కేక్‌ల కొనుగోళ్లు





కేక్‌లు కొనుగోలు చేస్తున్న ప్రజలు

పీలేరు, డిసెంబరు 31: ఆంగ్ల సంవత్సరాదిని జరుపుకోవడానికి ప్రజల సన్నాహాలతో ఆదివారం జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాల్లో సందడి నెలకొంది. పీలేరు పట్టణంలో సందడి నెలకొంది. పీలేరు పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు బట్టలు, కేక్‌ల కొనుగోలుకు రావడంతో పీలేరులో ఆదివారం సాయంత్రం బేకరీలు, రెడీమేడ్ బట్టలు, పూల దుకాణాలు కిటకిటలాడాయి. కొత్త ఏడాది సందర్భంగా దైవదర్శనం కోసం పెద్దఎత్తున ప్రజలు తరలి వస్తారని కోటపల్లెలోని పద్మావతి ఆండాళ్ సమేత వేంకటేశ్వర స్వామి, వేంకటాద్రి ఇండ్ల వద్ద శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాలు, శివాలయం ప్రత్యేకంగా ముస్తాబయ్యాయి. ఆ ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. అదేవిధంగా పట్టణంలోని చర్చిలను కూడా నిర్వాహకులు సుందరంగా అలంకరించారు. నూతన ఆంగ్ల సంవత్సరాదికి స్వాగతం పలికేందుకు వాటిల్లో ఆదివారం అర్ధరాత్రి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్థానిక గాంధీ రోడ్డులో ఉన్న సౌత్ ఆంధ్రా లూథరన్ చర్చిలో పాస్టర్ సుందర్‌రావు క్రీస్తుపై ప్రత్యేక గీతాలు ఆలపించారు. పట్టణంలో మద్యం దుకాణాల్లోనూ కొనుగోళ్లు భారీగా జరిగాయి. నూతన ఏడాది స్వాగత సంబరాలంటూ ఎవరూ వీధుల్లోకి రాకూడదని, ఆరుబయట మద్యం సేవించొద్దని, స్కూటర్ ర్యాలీలు నిర్వహించరాదని పీలేరు అర్బన్ సీఐ మోహన్‌రెడ్డి హెచ్చరికలు జారీ చేశారు. తమ హెచ్చరికలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.

స్పందన కార్యక్రమం తాత్కాలికంగా రద్దు

- కలెక్టర్ పీఎస్ గిరీషా

రాయచోటి (కలెక్టరేట్), డిసెంబరు 31: సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా జగనన్నకు చెబుదాం-స్పందన అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ పీఎస్ గిరీషా ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి స్పందన ఫిర్యాదులను సమర్పించేందుకు కలెక్టరేట్‌కు రావద్దని కలెక్టర్ తెలిపారు.

ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

రాయచోటి (కలెక్టరేట్), డిసెంబరు 31: కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా జిల్లా ప్రజలకు ప్రజాప్రతినిధులు, అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కలెక్టర్ పీఎస్ గిరీషా, ఎంపీ మిథున్‌రెడ్డి, ప్రభుత్వ విప్ శ్రీకాంత్‌రెడ్డి, శాసనమండలి ఉపాధ్యక్షురాలు జకియాఖానం, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ ఆదివారం ఒక ప్రకటనలో జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

వైసీపీ తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు

- సీఎం జగన్ పాలన బిహార్‌ను తలపిస్తోంది
- ఎంపీగా పోటీ చేస్తా ఆశీర్వదించండి
- జడ్పీ మాజీ చైర్మన్ సుగవాసి బాలసుబ్రహ్మణ్యం



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ రాజంపేట పార్లమెంట్ నాయకుడు సుగవాసి బాలసుబ్రహ్మణ్యం

సుండుపల్లె, డిసెంబరు 31: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన ఏపీని మరో బిహార్‌లా మార్చేశారని టీడీపీ పార్లమెంటరీ నేత, జడ్పీ మాజీ చైర్మన్ సుగవాసి బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. ఆదివారం మండలంలోని మాచిరెడ్డిగారిపల్లె గ్రామ పంచాయతీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు ఘనస్వాగతం పలికారు. టీడీపీ నాయకులతో కలిసి వాయలొడ్డు బిడికీలో టీడీపీ నాయకులను కలిశారు. మాచిరెడ్డిగారిపల్లె సమీపంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేశారని, 2019 ఎన్నికల్లో ఓడిపోయింది టీడీపీ అభ్యర్థులు కాదు రాష్ట్ర ప్రజలు అని ఆయన అన్నారు. ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తానని ఏపీని జగన్ బిహార్‌లా మార్చేశారని తీవ్రంగా విమర్శించారు. ఎక్కడ చూసినా అరాచకాలు, అక్రమాలు, ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం తప్ప అభివృద్ధి కనిపించని ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, ఉద్యోగులు, నిరుద్యోగులు, యువకులు చంద్రబాబు పాలనను కోరుకుంటున్నారన్నారు. భూ హక్కు చట్టం పేరుతో రాష్ట్రంలో రైతుల కడుపు కొట్టేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమి అఖండ మెజార్టీతో అధికారంలోకి రావడం తథ్యం అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాలతో ఎంపీగా పోటీ చేస్తాను ఆశీర్వదించండి, గతంలో నాన్నలా నన్ను కూడా ఆదరించండి అండగా ఉంటానన్నారు. వైసీపీ తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని టీడీపీ కార్యకర్తలకు సుగవాసి కుటుంబం అండగా ఉంటుందన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు తన పేరును పరిశీలనలోకి తీసుకున్నారని రాజంపేట ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం వస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. నాలుగు గ్రామ పంచాయతీల రైతులకు సాగునీటిని అందించే ప్రాజెక్టు తెగిపోయినా ఇప్పటి వరకు మరమ్మతులు చేయకపోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కార్యకర్తలందరూ ఒకటిగా ఉండి వైసీపీ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలన్నారు. అధికార పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేలు తమ స్వలాభం కోసం ప్రాకులాడుతున్నారే తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రెడ్డెప్ప, తెలుగు యువత ప్రతినిధి దామోదర్‌నాయుడు, బీసీ సెల్ అధికార ప్రతినిధి చిట్టెం రామచంద్ర, ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకుడు ఆనంద్‌నాయక్, టీడీపీ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లునాయుడు, ప్రసాద్‌బాబు, ఎల్‌వీ రమణ, చంద్రమౌళి, రెడ్డినాయక్, మేకల మహబూబ్‌బాషా, అమర్‌నాథరెడ్డి, యర్రంరెడ్డి, ఉపసర్పంచ్ ఆకుల శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

చీకటిపల్లె సర్పంచుపై హైకోర్టులో కేసు

- సర్పంచుగా ఉంటూ ఎస్వీ వర్సిటీ పాలకవర్గ సభ్యుడయ్యాడనే అభియోగం
- కోర్టుకెక్కిన చీకటిపల్లె వైసీపీ వర్గ పోరు




కలికిరి, డిసెంబరు 31: మండలంలోని చీకటిపల్లె పంచాయతీ సర్పంచు టి.సురేంద్రనాథ రెడ్డిపై రాష్ట్ర హైకోర్టులో కేసు నమోదైంది. ఈ మేరకు ఏడుగురు ప్రతివాదులకు కోర్టు నుంచి నోటీసులు జారీ అయ్యాయి. అదే పంచాయతీకి చెందిన కృష్ణారెడ్డి గారి మదనమోహన్‌రెడ్డి అనే వ్యక్తి దాఖలు చేసిన పిటీషన్‌ను హైకోర్టు విచారణకు స్వీకరించింది. ఈ రిట్ పిటీషన్‌కు 30602/2023 నెంబరును కోర్టు కేటాయించింది. కేసుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. 2021లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో చీకటిపల్లె సర్పంచు పదవికి వైసీపీ మద్దతుదారుగా టి.సురేంద్రనాథ రెడ్డి పోటీ చేశారు. వైసీపీకే చెందిన మదనమోహన్ రెడ్డి కూడా వైసీపీ రెబల్ అభ్యర్థిగా ఆయనపై పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో సర్పంచుగా సురేంద్రనాథరెడ్డి ఎన్నికై బాధ్యతలు చేపట్టారు. ఇదిలా ఉండగా తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ పాలకవర్గం నియామకం కోసం గతంలో నోటిఫికేషన్ జారీ అయింది. కలికిరి, తిరుపతిలో విద్యాసంస్థలను నిర్వహిస్తున్న సురేంద్రనాథ రెడ్డి పాలకవర్గ సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకున్నారు. విద్యా సంస్థల కేటగిరీ కింద సురేంద్రనాథరెడ్డిని వర్సిటీ పాలకవర్గ సభ్యుడిగా నియమిస్తూ ప్రభుత్వం 2023 ఆగస్టు 31న జీవో నెంబరు 57 విడుదల చేసింది. 2023 సెప్టెంబరు 1న ఈ మేరకు నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. ఇదే అంశంపైన ప్రస్తుతం వైసీపీకే చెందిన మదనమోహన్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించాడు. తాను సర్పంచుగా ఉన్నాననే విషయం మరుగుపరిచి కేవలం విద్యా సంస్థల నిర్వాహకుడి కోటా నుంచి పాలకవర్గ సభ్యుడయ్యాడని, పంచాయతీ రాజ్ చట్టం 1994కు ఇది విరుద్ధమని మదనమోహన్ రెడ్డి కోర్టుకెక్కాడు. పరిశీలించిన కోర్టు కేసును విచారణకు స్వీకరించింది. ఈ కేసులో పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి, ఉన్నత విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనరు, ఎస్వీ యూనివర్సిటీ రిజిస్ట్రారు, అన్నమయ్య జిల్లా పంచాయతీ అధికారి, చీకటిపల్లె పంచాయతీ కార్యదర్శి, సర్పంచు సురేంద్రనాథరెడ్డిలను ప్రతివాదులుగా చేర్చుతూ ఆ మేరకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించి విచారణను వాయిదా వేసింది. కాగా కోర్టులో కేసు వేసిన వైసీపీ నాయకుడు మదనమోహన్ రెడ్డి మాట్లాడుతూ తాను సర్పంచుగా ఉన్నాననే వాస్తవాన్ని దాచి పెట్టి ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించిన సురేంద్రనాథ రెడ్డిపై చీటింగ్ కేసు నమోదు చేయాలని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు.

ప్రజాసేవే లక్ష్యం

- మారుతీ గుది ఫౌండేషన్ అధినేత మారుతీ నాయుడు



సంబేపల్లె, డిసెంబరు 31: బడుగు, బలహీన వర్గాలు, నిరుపేదలకు ఆర్థిక, సామాజిక సేవా భావాలను అందించడమే మారుతీ గుది ఫౌండేషన్ ముఖ్య లక్ష్యమని ఆ ఫౌండేషన్ అధినేత మారుతీనాయుడు ఆదివారం తెలిపారు. రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో తమ ఫౌండేషన్ ద్వారా ప్రజలకు చేరువై సేవలు అందిస్తామని తెలిపారు. సంబేపల్లె మండలంలోని గుట్టపల్లె గ్రామం బట్టవాండ్లపల్లికి చెందిన ఆయన తన సేవాభావాలతో ప్రజలకు చేయూతనివ్వడం తమ కర్తవ్యం అని తెలిపారు. విద్య, వైద్యం, ఆరోగ్యం వంటి అంశాల్లో తనదైన శైలిలో ఫౌండేషన్ ద్వారా ఆదుకునేందుకు సహకరిస్తామన్నారు. మారుమూల ప్రాంతంలో పాడి రైతుల ప్రయోజనాల కోసం గిట్టుబాటు ధర కల్పిస్తూ మారుతీ పాల డెయిరీ ద్వారా ఏడు సంవత్సరాలు పాడి రైతులకు సేవలందించామని, స్వగ్రామంలో దైవ కార్యక్రమాల్లో కూడా తన వంతు సహకారాన్ని అందించినట్లు తెలిపారు. ఉత్తమ సేవాభావాలతో ఫౌండేషన్ ద్వారా సేవలందించడం గొప్ప లక్షణం అన్నారు. ప్రతి ఒక్కరూ మానవసేవే మాధవసేవ అన్న లక్ష్యంతో సమాజంలో తన వంతు సహకారాన్ని అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు.

ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి

అన్నమయ్య
జిల్లా వార్తలు
I
సోమవారం 1 జనవరి 2024

ఎమ్మెల్యే X మున్సిపల్ చైర్‌పర్సన్



మదనపల్లె మున్సిపల్ కార్యాలయం

- పురపాలనలో మూడోసారి రద్దయిన సమావేశం

మదనపల్లె, డిసెంబరు 31: మదనపల్లె మున్సిపాలిటీలో ఎమ్మెల్యే ఎం.నవాజ్‌బాషా, చైర్‌పర్సన్ వి.మనూజ మధ్య విభేదాల నేపథ్యంలో మున్సిపల్ సాధారణ సమావేశం మరోసారి రద్దయింది. ఇప్పటికే గత ఏడాది మే, సెప్టెంబరు నెలలోనూ ఇదే పరిస్థితి ఏర్పడగా, తాజాగా డిసెంబరుతో కలిపి ముచ్చటగా మూడుసార్లు రద్దయినట్లయింది. ఇదిలా ఉండగా నవంబరు నాటి సమావేశం ఎన్నడూ లేనంతగా అధికార పార్టీ కౌన్సిలర్లే రెండు వర్గాలుగా విడిపోయినట్లుగా సాగింది. ఒకానొక దశలో చైర్‌పర్సన్‌ను మెజార్టీ కౌన్సిలర్లు నిలదీశారు. ముందు జరిగిన సమావేశంలో పాలకవర్గం ఆమోదం తెలిపిన అజెండాలోని అంశాలను డీసెంట్ పేరుతో మళ్లీ అజెండాతో కౌన్సిల్‌కు తీసుకురావడంపై వైస్‌చైర్మన్ జింకా వెంకటాచలపతి ఖండించారు. నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించారంటూ చైర్‌పర్సన్‌ను మెజార్టీ కౌన్సిలర్లు కూడా నిలదీశారు. ఆమె సమాధానం దాటవేసే ప్రయత్నం చేయడంతోపాటు తాజాగా కౌన్సిల్ తీసుకున్న నిర్ణయాన్ని ఇప్పటికిప్పుడే మినిట్స్ పుస్తకంలో రాయాలని పట్టుబట్టారు. అంతలోనే ఆమె కౌన్సిల్ సమావేశం నుంచి బయటకు వెళ్లిపోవడం, తర్వాత చైర్‌పర్సన్ గదిలోకి వెళ్లి తిరిగి నిలదీయడంతో పెద్ద వివాదమే ఏర్పడింది. ఆ విషయాన్ని పక్కన పెడితే, ఏడాది చివరి సమావేశం రద్దు కావడాన్ని కౌన్సిలర్లు జీర్ణించుకోలేక పోతున్నారు. వారిద్దరూ పంతాలు, పట్టింపులకు పోయి ఏకంగా సమావేశం జరగకుండా చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. దీనిని ఎవరూ బహిరంగంగా చెప్పలేకపోయినా..అధికారులు, పార్టీ నాయకుల మధ్య ప్రస్తావిస్తున్నారు. మున్సిపాలిటీ పాలన, అభివృద్ధి పనుల్లో ఎన్నో అంశాలపై చర్చ జరగాల్సి ఉండగా, ఆ అవకాశమే లేకుండా చేస్తున్నారని మండిపడుతున్నారు. మున్సిపల్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మూడు సమావేశాలు జరగకుండా రద్దయిన సందర్భాలు లేవని చెబుతున్నారు. మున్సిపాలనలో ఎమ్మెల్యే మితిమీరిన జోక్యం చేసుకుంటున్నారని, అజెండాలో తనను సంతకానికే పరిమితం చేశారని చైర్‌పర్సన్ ఆది నుంచీ అసంతృప్తిగా ఉన్నారు. ఇలా ఏడాది కాలంగా వీరి మధ్య అంతర్గత విభేదాలు, వివాదాలు జరుగుతున్నా.. గత ఏడాది మే నుంచి బహిర్గతం అయ్యాయి. అప్పటి నుంచి ఏదో రూపంలో జరుగుతున్నా..నవంబరు నెల సాధారణ సమావేశంతో మరింత ముదిరిపాకాన పడ్డాయి. అధికార పార్టీ కౌన్సిలర్లే రెండు వర్గాలుగా ఏర్పడి నీవెంతంటే నీవెంత అనే స్థాయికి వెళ్లాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని డిసెంబరు సమావేశం నిర్వహించకుండా జాగ్రత్త పడినట్లు చెబుతున్నారు. రాజకీయ నాయకుల మధ్య ఏర్పడిన విభేదాలతో మున్సిపాలిటీలో చిన్నస్థాయి ఉద్యోగి నుంచి కమిషనర్ వరకూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇందులో భాగంగానే కొత్తగా వచ్చిన డీఈతో పాటు ఇద్దరు ఏఈలు సెలవులో వెళ్లిపోవాల్సివచ్చింది. వారంతా ఇప్పటికీ సెలవులోనే కొనసాగుతున్నారు. యధావిధిగా అధికారులేమో డిసెంబరు నెలకు సంబంధించిన అజెండా సిద్ధం చేశారు. అజెండాకు ఫైనల్‌గా ఎమ్మెల్యే నుంచి ఆమోదం లభించిన తర్వాతే సంతకానికి చైర్‌పర్సన్‌కు వెళ్లి తర్వాత కౌన్సిల్‌కు వస్తుంది. స్థూలంగా ఇక్కడ జరుగుతున్న ప్రక్రియ ఇది. కాగా సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అధికార వైసీపీ..అభ్యర్థుల ఎంపికపై దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా స్థానిక ఎమ్మెల్యేను తాడేపల్లె ప్యాలెస్‌కు పిలిపించి టికెట్ అంశంపై సీఎం జగన్ చర్చించారు. అక్కడ ఏం జరిగిందో తెలీదు కానీ అప్పటి నుంచి ఎమ్మెల్యే నవాజ్‌బాషా స్థానికంగా అందుబాటులో లేరు. టికెట్ లేదని చెప్పడంతో తన ప్రయత్నాల్లో ఉన్నట్లు స్థానికంగా ప్రచారం సాగింది. ఈ క్రమంలో అజెండా తయారైనా ఆమోదం తెలపడానికి అందుబాటులో లేకపోవడంతో రద్దయినట్లు చెబుతుండగా, కొందరు మాత్రం నవంబరు నెలలో జరిగిన వివాదాన్ని దృష్టిలో పెట్టుకుని రద్దు చేసినట్లు మరికొందరు చెబుతున్నారు. ఏదిఏమైనా ఎమ్మెల్యే, చైర్‌పర్సన్ మధ్య వివాదం ముదిరి పాకాన పడుతోందన్న విషయం స్పష్టమవుతోంది. వచ్చే సాధారణ ఎన్నికల్లో ఈ ప్రభావం తీవ్రంగా ఉంటుందని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు.

చేనేత సమస్యలు తెలుసుకుంటున్న టీడీపీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రాజు



చేనేతల అభ్యున్నతికి టీడీపీ కృషి

- టీడీపీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రాజు

ఒంటిమిట్ట, డిసెంబరు 31: చేనేతల అభ్యున్నతికి టీడీపీ కృషి చేస్తుందని రాజంపేట పార్లమెంటు అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఒంటిమిట్ట, కొండమాచుపల్లె, సాలాబాదు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి చేనేతల సమస్యలను తెలుసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి చేనేత రంగాన్ని విస్మరించారని పలువురు చేనేతలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వచ్చేది టీడీపీ ప్రభుత్వమేనని చేనేతల సమస్యలన్నీ పరిష్కరిస్తామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. విభేదాలు వీడి టీడీపీ విజయం, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కోసం పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. మాజీ ఎంపీటీసీ ఓమినేని సుబ్బమ్మ, కొండమాచుపల్లె మాజీ సర్పంచ్ మావిళ్ల శ్రీహరి కలిసి టీడీపీ పార్టీ విజయాన్ని కృషి చేయాలని ఆయన సూచించారు.

అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థికసాయం

అనారోగ్యంతో బాధపడుతున్న మండలంలోని ముస్లిం సోదరులకు ఆర్థిక సాయం అందజేశారు. చెన్నైలో చికిత్స పొందుతున్న షాజహాన్ అనే బాలికకు 20 వేల రూపాయలు, షరీఫ్‌కు రూ.20 వేలు నగదును ఆయన అందజేశారు. ఆయన వెంట మామిళ్ల శ్రీహరి, సాదు శ్రీనివాసులు, కుమారి శివారెడ్డి, షేక్‌హుస్సేన్, శరత్‌రెడ్డి, మదుగుల నరసింహులు, పిచ్చిరెడ్డి, శేఖర్‌రెడ్డి, సుబ్రమణ్యంనాయుడు, సురేష్, హరినాథరెడ్డి, రాజు, వినోద్‌రెడ్డి, ముస్లిం మైనారిటీ నాయకుడు షఫీ, బొడిచెర్ల శ్రీను, కార్యకర్తలు ఉన్నారు.

ఉన్నాయంతే..

- జగన్ పాలనలో.. కార్పొరేషన్లు నిర్వీర్యం
- నిరుద్యోగులకు రుణాలు ఇవ్వక నిరుపయోగంగా..

(కడప - ఆంధ్రజ్యోతి): మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండరు విడుదల చేస్తామని ప్రతిపక్ష నేత హోదాలో జగన్ నిరుద్యోగులకు హామీ ఇచ్చారు. ఖాళీ ఉద్యోగాలన్నీ భర్తీ చేస్తానని... కేవలం సచివాలయ ఉద్యోగులను భర్తీ చేసి ఉద్యోగాలు ఇచ్చామంటూ గొప్పలు చెప్పుకుంటూపోతున్నారు. కనీసం ఉద్యోగాలు లేని నిరుద్యోగులకు గత ప్రభుత్వ హయాంలో ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్ల ద్వారా రుణాలు ఇచ్చేవారు. అయితే జగన్ వాటన్నింటికీ మంగళం పాడేశారు.

నాలుగేళ్ల క్రితం నిరుద్యోగులకు రుణాలు ఇచ్చేందుకు సందడిగా ఉండే కార్పొరేషన్లు నేడు ఉన్నాయంటే ఉన్నాయన్న చందంగా తయారయ్యాయి. ఒక విధంగా చెప్పాలంటే కార్పొరేషన్లను జగన్ నిరుపయోగం చేశారని నిరుద్యోగ యువత మండిపడుతోంది. డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగులకు చంద్రబాబు హయాం లో రూ.3 వేలు నిరుద్యోగ భృతి అందేది. దాన్ని అటకెక్కించారు. ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్ ద్వారా ప్రతి యేటా నిరుద్యోగులకు ఉపాధి కోసం వ్యక్తిగతంతో పాటు గ్రూపు రుణాలు ఇచ్చేవారు. ఇందులో 50 శాతం సబ్సిడీ ఉంటుంది. అంటే లక్ష రూపాయల యూనిట్‌కు రూ.50వేలు ప్రభుత్వ సబ్సిడీ అందిస్తే మిగతా సొమ్ము బ్యాంకు ద్వారా రుణం ఇప్పించేవారు. ఆ సొమ్ముతో ఏదొకటి ఉపాధికి అంగడి పెట్టుకునేవారు. బ్యాంకులో తీసుకున్న రుణాన్ని కంతుల వారీగా చెల్లించేవారు. ఇది గత ప్రభుత్వాల హయాం నుంచి అమలవుతుంది. ఏటా దరఖాస్తులు తీసుకుని రుణాలు ఇచ్చేవారు. చంద్రబాబు హయాంలో ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీల అభ్యున్నతి కోసం కార్పొరేషన్ ద్వారా రూ.లక్ష మొదలుకుని రూ.15లక్షల వరకు రుణాలు ఇచ్చేవారు. వాటితో స్థానికంగానే దుకాణాలు, జిరాక్స్, వెల్డింగ్ ఇతరత్రా ఏర్పాటు చేసుకుని జీవనోపాధి పొందడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించేవారు. యూనిట్ కాస్ట్ మేరకు సబ్సిడీతో రుణాలు ఇచ్చేవారు. ఎస్సీ, ఎస్టీలకైతే ఇన్నోవా కార్లను, కులవృత్తివారికి ఆధునిక పనిముట్లు అందించారు.

- 2016-17 ఆర్థిక సంవత్సరంలో చంద్రబాబు హయాంలో బీసీ కార్పొరేషన్ ద్వారా 2148 యూనిట్లు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 1592, ఎస్టీ ద్వారా 135, కాపు కార్పోరేషన్ ద్వారా 1846 యూనిట్లు కేటాయించింది. ఇందుకుగాను బీసీ కార్పోరేషన్‌కు రూ.35 కోట్లు, ఎస్సీ కార్పొరేషన్‌కు రూ.20.59 కోట్లు, ఎస్టీ కార్పొరేషన్‌కు రూ.1.70 కోట్లు, కాపు కార్పొరేషన్‌కు 18.65 కోట్లను సబ్సిడీగా కేటాయించింది. ఇంతే మొత్తాన్ని బ్యాంకు రుణం ఇచ్చేది. రూ.2లక్షలు రుణం తీసుకుంటే లక్ష ప్రభుత్వ సబ్సిడీ ఇస్తే మిగతా లక్ష బ్యాంకు ఇచ్చేది.
- 2018-19 ఆర్థిక సంవత్సరంలో చంద్రబాబు సర్కారు బడుగులకు పెద్దపీట వేసింది. 2018-19లో నాయీ బ్రాహ్మణులకు ఒక గ్రూపునకు రూ.15 లక్షలు కేటాయించింది. ఇందులో సబ్సిడీ 7.50 లక్షలు ఆ ఏడాది జిల్లాకు ప్రభుత్వం రూ.5 కోట్లు కేటాయించింది. రజకులకు 6 కోట్లు, వడ్డెరలకు రూ.3.50 కోట్లు, వాల్మీకి 3.50 కోట్లు, విశ్వబ్రాహ్మణులకు 3.50 కోట్లు, శాలివాహనులకు 3.50 కోట్లు, సగర ఉప్పర వర్గాలకు రూ.3కోట్లు, మేదరలకు రూ.3కోట్లు, క్రిష్ణబలిజలకు 3.50 కోట్లు, దూదేకులకు రూ.2కోట్లు కేటాయించింది. ఎస్సీ ఎస్టీలకు సంబంధించి 22,500 మందికి సబ్సిడీ రుణాలు ఇచ్చారు. ఇందులో ఇన్నోవా వాహనాలు కూడా ఉన్నాయి. మొట్టమొదటిసారిగా ట్రాన్స్‌జెండర్లకు కూడా రుణాలు ఇచ్చారు. అప్పట్లో రూ.1.50 కోట్లు వారికి కేటాయించారు. సంచార జాతుల వారికి గత ప్రభుత్వాల్లో ఎలాంటి పథకాలు ఉండేవి కావు. వారు ఒక చోట నివాసం ఉండరు. అందుకే వారికి రేషన్‌కార్డులు కానీ, బ్యాంకు ఖాతాలు కానీ ఉండవు. బ్యాంకులు కూడా ఇలాంటి వారికి రుణాలు ఇచ్చేందుకు ఆసక్తి చూపించవు. అయితే చంద్రబాబు తొలిసారిగా రూ.8 కోట్లను సంచార జాతులకు అందించారు. బద్వేలు నియోజకవర్గంలోనే వీరికి 1.24 కోట్లు కేటాయించారు. మైనార్టీలకు దుకాన్ మకాన్ ద్వారా రూ.50వేలు అందించారు. బీసీ మహిళలకు మూడునెలల పాటు శిక్షణ ఇచ్చి రూ.5వేలు విలువ చేసే కుట్టుమిషన్లు అందించారు. ఇలాంటి పథకాలు అప్పట్లో అందేవి. అయితే ఒక్కఛాన్స్ అంటూ జగన్ అలవి కాని హామీలు ఇచ్చారు. చంద్రబాబు కన్నా మెరుగైన పథకాలు ఉంటాయని భావించి గంపగుత్తగా జగన్‌కు ఓట్లు వేశారు. జగన్ సీఎం పీఠం ఎక్కాక నిరుద్యోగులకు సున్నం పెట్టారు.











మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- రాయచోటిలో మోకాళ్లపై నిలబడి నిరసన
- సీఐటీయూ ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శన




రాయచేటిలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మోకాళ్లపై నిలబడి నిరసన తెలుపుతున్న పారిశుధ్య కార్మికులు, మున్సిపల్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శన

రాయచోటిటౌన్, డిసెంబరు 31: రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో పనిచేస్తున్న మున్సిపల్ పారిశుధ్య కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను తక్షణమే పర్మినెంట్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నేలపాటి శ్రీనివాసులు, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిగాళ్ల శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఆదివారం రాయచోటి మున్సిపల్ కార్యాలయం నుంచి నేతాజి సర్కిల్ వరకు కార్మిక ప్రదర్శన నిర్వహించి అనంతరం కార్మికులు, ఏఐటీయూసీ నాయకులు మోకాళ్ల మీద నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో ప్రజల మలమూత్రాలు శుభ్రం చేస్తూ పట్టణాలను, నగరాలను పరిశుభ్రంగా ఉంచుతున్న మున్సిపల్ పారిశుధ్య, ఇంజనీరింగ్ ఇతర విభాగాల ఉద్యోగులు, కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయని ఆరోపించారు. రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను దృష్టిలో ఉంచుకుని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ సీనియర్ నాయకుడు వెంకటేశు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కేశవరావు, అక్షిత్‌కుమార్, వెంకటలక్ష్మి, వెంకటేశ్, ఆదిలక్ష్మి, మహేశ్, సుజాత, సరోజ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శన

మున్సిపల్ కార్మికులు చేపట్టిన రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా 6వ రోజు స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో రాయచోటి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చెన్నయ్య, రాంబాబు మాట్లాడుతూ గడిచిన నాలుగున్నరేళ్లుగా మున్సిపల్ ఉద్యోగ కార్మికులు తమ సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వ పెద్దలకు అభ్యర్థించి వినతులు సమర్పించారు. అయినా పరిష్కారం కానందున విసిగి వేసారిన కార్మికులు సమ్మెబాట పట్టాల్సి వచ్చిందన్నారు. కార్మికశాఖ ప్రతిపాదనల మేరకు జీవో ఆర్‌టీ నెంబర్ 30 ప్రకారం పంప ఆపరేటర్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వర్కర్స్, వర్క్ ఇన్స్పెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, బిల్ కలెక్టర్లు, స్ట్రీట్ లైటింగ్, టౌన్‌ప్లానింగ్, ఆఫీసు నిర్వహణ కార్మికులకు వేతనాలు పెంచుతామని మూడేళ్లుగా హామీలతోనే సరిపెడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ లీడర్లు సిద్దయ్య, సిద్దమల్లు, రవికుమార్, వెంకట్రమణ, మంగమ్మ, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.



12వ రోజుకు సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మె



అర్ధనగ్న ప్రదర్శలో సమగ్ర శిక్ష ఉద్యోగులు

రాయచోటిటౌన్, డిసెంబరు 31: సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 20 నుంచి చేపట్టిన నిరసన సమ్మె ఆదివారం నాటికి 12వ రోజుకు చేరింది. ఆదివారం సమగ్ర శిక్ష ఉద్యోగులు అర్ధనగ్న ప్రదర్శన చేసి నిరసన తెలియజేశారు. వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయడమే కాకుండా సమాన పనికి సమాన వేతనం అందజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన నాడు- నేడు నుంచి పిల్లల చదువులకు అవసరమయ్యే అమ్మఒడి, జగనన్న విద్యాకానుక, మధ్యాహ్న భోజనం, యూడైస్ తదితర వాటిని ఎప్పటికప్పుడు ప్రభుత్వం నిర్దేశించిన సమయాల్లో విధులను పూర్తి చేస్తున్నామన్నారు. రూ.10 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్‌తో కూడిన గ్రాట్యుటీ, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈపీఎఫ్, ఈఎస్ఐ కార్డు సదుపాయాన్ని కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా సమగ్ర శిక్ష ఉద్యోగులకు షోకాజు నోటీసులు, టర్మినేషన్లు ఇచ్చి ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. సమగ్ర ఉద్యోగులకు ఇచ్చిన షోకాజు నోటీసులను, టర్మినేషన్ ఆర్డర్స్‌ను మంటల్లో వేసి దహనం చేసి నిరసన తెలియజేశామన్నారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు నీలిపల్లె రోడ్డుకు మోక్షం



నీలిపల్లె రోడ్డులో మరమ్మతులు చేస్తున్న దృశ్యం

నందలూరు, డిసెంబరు 31: మండల కేంద్రంలోని బస్టాండు కూడలి నుంచి నీలిపల్లెకు వెళ్లే పాత రోడ్ల భవనాల శాఖ రహదారికి జనసేన నేతల వల్ల మోక్షం లభించింది. డిసెంబరు 8న 'ఇవి జగనన్న రోడ్లే..' అనే కథనం ఫొటోతో ప్రచురితమైన విషయం పాఠకులకు విదితమే. ఈ కథనాన్ని చూసి చలించిన నియోజకవర్గ జనసేన నాయకుడు శ్రీనివాసరాజు తన సొంత నిధులతో దాదాపు 300 మీటర్లకు పైగా రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ శివప్రసాద్, జనసేన నేత చలపతి ఈ పనులను ప్రారంభించారు. దీంతో ఆ ప్రాంతవాసులు హర్షం వెలిబుచ్చారు.

ప్రజా సంక్షేమమే - వికసిత్ భారత్

నందలూరు, డిసెంబరు 31: ప్రజాసంక్షేమమే లక్ష్యంగా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర చేపట్టనున్నట్లు బీజేపీ రాష్ట్ర నాయకుడు నాగోతు రమేశ్‌నాయుడు, రాజంపేట అసెంబ్లీ కో-కన్వీనర్ డాక్టర్ అరిగె రాంప్రసాద్‌లు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని నందలూరు, ఆడపూరు పంచాయతీలలో కో-ఆర్డినేటర్ కోడూరు ఆదినారాయణ అధ్యక్షతన వికసిత్ భారత సంకల్ప యాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో నందలూరు గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉపసర్పంచ్‌లు సుభాషిణి, ఇబ్బు, ఈవోఆర్‌డీ సతీష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రూ.50 వేలు ఆర్థిక సాయం



చెక్కు అందిస్తున్న సాయివికాస్‌రెడ్డి తదితరులు

చిట్వేలి, డిసెంబరు 31: రాజుకుంట పంచాయతీ అనుంపల్లె నివాసి మాదినేని చంద్రశేఖర్ గత కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేక ఇంటి వద్దే అవస్థలు పడుతుండేవాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ అధినేత కుమారుడు సాయివికాస్‌రెడ్డి ఆదివారం బాధితుడిని ఆయన స్వగృహంలో పరామర్శించి రూ.50 వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నరసింహులు, రంగయ్య, వెంకటరమణ, వేణుగోపాల్‌రెడ్డి, ముక్కావారిపల్లె సర్పంచ్ అరవ శ్రీధర్, రమణరాజు, కిరణ్, సురేష్, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

'హిందువుల చిరకాల కోరిక'

రాజంపేట, డిసెంబరు 31: అయోధ్యలో రామమందిర నిర్మాణం హిందువుల చిరకాల కోరిక అని బీజేపీ నంద్యాల పార్లమెంటు ఇన్‌చార్జి పోతుగుంట రమేశ్‌నాయుడు పేర్కొన్నారు. రాజంపేట బీజేపీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆదినారాయణ, నాగరాజు, రమణ, నరేష్, సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతో లక్ష్మీనారాయణ భేటీ

రాజంపేట, డిసెంబరు 31: టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుతో రాజంపేట పార్లమెంటు లీగల్ సెల్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ భేటీ అయ్యారు. కుప్పం పర్యటనలో భాగంగా చంద్రబాబును కలిసి ఆయనను శాలువాతో సత్కరించి రాజంపేట రాజకీయ పరిస్థితులపై మాట్లాడారు.



ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
అన్నమయ్య
జిల్లా వార్తలు
III
సోమవారం 1 జనవరి 2024

న్యూ ఇయర్ జోష్..

- సందడిగా మారిన మార్కెట్లు
- భారీగా కేక్‌ల కొనుగోళ్లు





కేక్‌లు కొనుగోలు చేస్తున్న ప్రజలు

పీలేరు, డిసెంబరు 31: ఆంగ్ల సంవత్సరాదిని జరుపుకోవడానికి ప్రజల సన్నాహాలతో ఆదివారం జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాల్లో సందడి నెలకొంది. పీలేరు పట్టణంలో సందడి నెలకొంది. పీలేరు పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు బట్టలు, కేక్‌ల కొనుగోలుకు రావడంతో పీలేరులో ఆదివారం సాయంత్రం బేకరీలు, రెడీమేడ్ బట్టలు, పూల దుకాణాలు కిటకిటలాడాయి. కొత్త ఏడాది సందర్భంగా దైవదర్శనం కోసం పెద్దఎత్తున ప్రజలు తరలి వస్తారని కోటపల్లెలోని పద్మావతి ఆండాళ్ సమేత వేంకటేశ్వర స్వామి, వేంకటాద్రి ఇండ్ల వద్ద శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాలు, శివాలయం ప్రత్యేకంగా ముస్తాబయ్యాయి. ఆ ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. అదేవిధంగా పట్టణంలోని చర్చిలను కూడా నిర్వాహకులు సుందరంగా అలంకరించారు. నూతన ఆంగ్ల సంవత్సరాదికి స్వాగతం పలికేందుకు వాటిల్లో ఆదివారం అర్ధరాత్రి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్థానిక గాంధీ రోడ్డులో ఉన్న సౌత్ ఆంధ్రా లూథరన్ చర్చిలో పాస్టర్ సుందర్‌రావు క్రీస్తుపై ప్రత్యేక గీతాలు ఆలపించారు. పట్టణంలో మద్యం దుకాణాల్లోనూ కొనుగోళ్లు భారీగా జరిగాయి. నూతన ఏడాది స్వాగత సంబరాలంటూ ఎవరూ వీధుల్లోకి రాకూడదని, ఆరుబయట మద్యం సేవించొద్దని, స్కూటర్ ర్యాలీలు నిర్వహించరాదని పీలేరు అర్బన్ సీఐ మోహన్‌రెడ్డి హెచ్చరికలు జారీ చేశారు. తమ హెచ్చరికలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.

స్పందన కార్యక్రమం తాత్కాలికంగా రద్దు

- కలెక్టర్ పీఎస్ గిరీషా

రాయచోటి (కలెక్టరేట్), డిసెంబరు 31: సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా జగనన్నకు చెబుదాం-స్పందన అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ పీఎస్ గిరీషా ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి స్పందన ఫిర్యాదులను సమర్పించేందుకు కలెక్టరేట్‌కు రావద్దని కలెక్టర్ తెలిపారు.

ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

రాయచోటి (కలెక్టరేట్), డిసెంబరు 31: కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా జిల్లా ప్రజలకు ప్రజాప్రతినిధులు, అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కలెక్టర్ పీఎస్ గిరీషా, ఎంపీ మిథున్‌రెడ్డి, ప్రభుత్వ విప్ శ్రీకాంత్‌రెడ్డి, శాసనమండలి ఉపాధ్యక్షురాలు జకియాఖానం, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ ఆదివారం ఒక ప్రకటనలో జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

వైసీపీ తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు

- సీఎం జగన్ పాలన బిహార్‌ను తలపిస్తోంది
- ఎంపీగా పోటీ చేస్తా ఆశీర్వదించండి
- జడ్పీ మాజీ చైర్మన్ సుగవాసి బాలసుబ్రహ్మణ్యం



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ రాజంపేట పార్లమెంట్ నాయకుడు సుగవాసి బాలసుబ్రహ్మణ్యం

సుండుపల్లె, డిసెంబరు 31: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన ఏపీని మరో బిహార్‌లా మార్చేశారని టీడీపీ పార్లమెంటరీ నేత, జడ్పీ మాజీ చైర్మన్ సుగవాసి బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. ఆదివారం మండలంలోని మాచిరెడ్డిగారిపల్లె గ్రామ పంచాయతీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు ఘనస్వాగతం పలికారు. టీడీపీ నాయకులతో కలిసి వాయలొడ్డు బిడికీలో టీడీపీ నాయకులను కలిశారు. మాచిరెడ్డిగారిపల్లె సమీపంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేశారని, 2019 ఎన్నికల్లో ఓడిపోయింది టీడీపీ అభ్యర్థులు కాదు రాష్ట్ర ప్రజలు అని ఆయన అన్నారు. ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తానని ఏపీని జగన్ బిహార్‌లా మార్చేశారని తీవ్రంగా విమర్శించారు. ఎక్కడ చూసినా అరాచకాలు, అక్రమాలు, ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం తప్ప అభివృద్ధి కనిపించని ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, ఉద్యోగులు, నిరుద్యోగులు, యువకులు చంద్రబాబు పాలనను కోరుకుంటున్నారన్నారు. భూ హక్కు చట్టం పేరుతో రాష్ట్రంలో రైతుల కడుపు కొట్టేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమి అఖండ మెజార్టీతో అధికారంలోకి రావడం తథ్యం అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాలతో ఎంపీగా పోటీ చేస్తాను ఆశీర్వదించండి, గతంలో నాన్నలా నన్ను కూడా ఆదరించండి అండగా ఉంటానన్నారు. వైసీపీ తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని టీడీపీ కార్యకర్తలకు సుగవాసి కుటుంబం అండగా ఉంటుందన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు తన పేరును పరిశీలనలోకి తీసుకున్నారని రాజంపేట ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం వస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. నాలుగు గ్రామ పంచాయతీల రైతులకు సాగునీటిని అందించే ప్రాజెక్టు తెగిపోయినా ఇప్పటి వరకు మరమ్మతులు చేయకపోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కార్యకర్తలందరూ ఒకటిగా ఉండి వైసీపీ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలన్నారు. అధికార పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేలు తమ స్వలాభం కోసం ప్రాకులాడుతున్నారే తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రెడ్డెప్ప, తెలుగు యువత ప్రతినిధి దామోదర్‌నాయుడు, బీసీ సెల్ అధికార ప్రతినిధి చిట్టెం రామచంద్ర, ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకుడు ఆనంద్‌నాయక్, టీడీపీ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లునాయుడు, ప్రసాద్‌బాబు, ఎల్‌వీ రమణ, చంద్రమౌళి, రెడ్డినాయక్, మేకల మహబూబ్‌బాషా, అమర్‌నాథరెడ్డి, యర్రంరెడ్డి, ఉపసర్పంచ్ ఆకుల శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

చీకటిపల్లె సర్పంచుపై హైకోర్టులో కేసు

- సర్పంచుగా ఉంటూ ఎస్వీ వర్సిటీ పాలకవర్గ సభ్యుడయ్యాడనే అభియోగం
- కోర్టుకెక్కిన చీకటిపల్లె వైసీపీ వర్గ పోరు



కలికిరి, డిసెంబరు 31: మండలంలోని చీకటిపల్లె పంచాయతీ సర్పంచు టి.సురేంద్రనాథ రెడ్డిపై రాష్ట్ర హైకోర్టులో కేసు నమోదైంది. ఈ మేరకు ఏడుగురు ప్రతివాదులకు కోర్టు నుంచి నోటీసులు జారీ అయ్యాయి. అదే పంచాయతీకి చెందిన కృష్ణారెడ్డి గారి మదనమోహన్‌రెడ్డి అనే వ్యక్తి దాఖలు చేసిన పిటీషన్‌ను హైకోర్టు విచారణకు స్వీకరించింది. ఈ రిట్ పిటీషన్‌కు 30602/2023 నెంబరును కోర్టు కేటాయించింది. కేసుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. 2021లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో చీకటిపల్లె సర్పంచు పదవికి వైసీపీ మద్దతుదారుగా టి.సురేంద్రనాథ రెడ్డి పోటీ చేశారు. వైసీపీకే చెందిన మదనమోహన్ రెడ్డి కూడా వైసీపీ రెబల్ అభ్యర్థిగా ఆయనపై పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో సర్పంచుగా సురేంద్రనాథరెడ్డి ఎన్నికై బాధ్యతలు చేపట్టారు. ఇదిలా ఉండగా తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ పాలకవర్గం నియామకం కోసం గతంలో నోటిఫికేషన్ జారీ అయింది. కలికిరి, తిరుపతిలో విద్యాసంస్థలను నిర్వహిస్తున్న సురేంద్రనాథ రెడ్డి పాలకవర్గ సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకున్నారు. విద్యా సంస్థల కేటగిరీ కింద సురేంద్రనాథరెడ్డిని వర్సిటీ పాలకవర్గ సభ్యుడిగా నియమిస్తూ ప్రభుత్వం 2023 ఆగస్టు 31న జీవో నెంబరు 57 విడుదల చేసింది. 2023 సెప్టెంబరు 1న ఈ మేరకు నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. ఇదే అంశంపైన ప్రస్తుతం వైసీపీకే చెందిన మదనమోహన్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించాడు. తాను సర్పంచుగా ఉన్నాననే విషయం మరుగు పరిచి కేవలం విద్యా సంస్థల నిర్వాహకుడి కోటా నుంచి పాలకవర్గ సభ్యుడయ్యాడని, పంచాయతీ రాజ్ చట్టం 1994కు ఇది విరుద్ధమని మదనమోహన్ రెడ్డి కోర్టుకెక్కాడు. పరిశీలించిన కోర్టు కేసును విచారణకు స్వీకరించింది. ఈ కేసులో పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి, ఉన్నత విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనరు, ఎస్వీ యూనివర్సిటీ రిజిస్ట్రారు, అన్నమయ్య జిల్లా పంచాయతీ అధికారి, చీకటిపల్లె పంచాయతీ కార్యదర్శి, సర్పంచు సురేంద్రనాథరెడ్డిలను ప్రతివాదులుగా చేర్చుతూ ఆ మేరకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించి విచారణను వాయిదా వేసింది. కాగా కోర్టులో కేసు వేసిన వైసీపీ నాయకుడు మదనమోహన్ రెడ్డి మాట్లాడుతూ తాను సర్పంచుగా ఉన్నాననే వాస్తవాన్ని దాచి పెట్టి ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించిన సురేంద్రనాథ రెడ్డిపై చీటింగ్ కేసు నమోదు చేయాలని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు.

ప్రజాసేవే లక్ష్యం

- మారుతీ గుది ఫౌండేషన్ అధినేత మారుతీ నాయుడు



సంబేపల్లె, డిసెంబరు 31: బడుగు, బలహీన వర్గాలు, నిరుపేదలకు ఆర్థిక, సామాజిక సేవా భావాలను అందించడమే మారుతీ గుది ఫౌండేషన్ ముఖ్య లక్ష్యమని ఆ ఫౌండేషన్ అధినేత మారుతీనాయుడు ఆదివారం తెలిపారు. రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో తమ ఫౌండేషన్ ద్వారా ప్రజలకు చేరువై సేవలు అందిస్తామని తెలిపారు. సంబేపల్లె మండలంలోని గుట్టపల్లె గ్రామం బట్టివాండ్లపల్లికి చెందిన ఆయన తన సేవాభావాలతో ప్రజలకు చేయూతనివ్వడం తమ కర్తవ్యం అని తెలిపారు. విద్య, వైద్యం, ఆరోగ్యం వంటి అంశాల్లో తనదైన శైలిలో ఫౌండేషన్ ద్వారా ఆదుకునేందుకు సహకరిస్తామన్నారు. మారుమూల ప్రాంతంలో పాడి రైతుల ప్రయోజనాల కోసం గిట్టుబాటు ధర కల్పిస్తూ మారుతీ పాల డెయిరీ ద్వారా ఏడు సంవత్సరాలు పాడి రైతులకు సేవలందించామని, స్వగ్రామంలో దైవ కార్యక్రమాల్లో కూడా తన వంతు సహకారాన్ని అందించినట్లు తెలిపారు. ఉత్తమ సేవాభావాలతో ఫౌండేషన్ ద్వారా సేవలందించడం గొప్ప లక్షణం అన్నారు. ప్రతి ఒక్కరూ మానవసేవే మాధవసేవ అన్న లక్ష్యంతో సమాజంలో తన వంతు సహకారాన్ని అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు.



వ్యాపారిపై దూసుకెళ్లిన బొలెరో వాహనం

- వ్యక్తికి గాయాలు
- రూ.లక్ష విలువ చేసే సామగ్రి ధ్వంసం

సంబేపల్లె, డిసెంబరు 31: కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిలోని సంబేపల్లె విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదురుగా చిరు వ్యాపారిపై ఆదివారం బొలేరో వాహనం దూసుకెళ్లడంతో ఎర్రయ్య అనే చిరు వ్యాపారికి గాయాలవడంతో పాటు రూ.లక్ష విలువ చేసే సామగ్రి ధ్వంసమైనట్లు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలానికి చెందిన ఎర్రయ్య బతుకుదెరువు కోసం ఆరేళ్ల క్రితం సంబేపల్లెకు వచ్చినట్లు తెలిపారు. ప్రతినిత్యం జాతీయ రహదారి పక్కన అద్దాలు, టోపీలు, మాస్కులు, ఓనీలు, మంకీ క్యాప్స్ పెట్టుకొని చిరువ్యాపారం చేసుకొని భార్య, పిల్లలను పోషించుకునేవారు. ఆదివారం వ్యాపారం చేసుకుంటుండగా పీలేరు వైపు నుంచి రాయచోటి వైపు వెళ్తున్న బొలెరో పికప్ చిరు వ్యాపారిపై దూసుకెళ్లింది. ఈ ఘటనలో వ్యాపారికి గాయాలు కాగా రూ.లక్ష వరకు సామగ్రి ధ్వంసమైనట్లు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, స్థానికులు గాయపడ్డ వ్యక్తిని 108 ద్వారా రాయచోటి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



ధ్వంసమైన సామగ్రి, (ఇన్‌సెట్లో) గాయపడ్డ ఎర్రయ్య



నూతన సంవత్సర వేడుకలకు ముస్తాబు

రాజంపేట, డిసెంబరు 31: రాజంపేట పట్టణంలో నూతన సంవత్సర వేడుకలకు పట్టణం ముస్తాబైంది. ప్రధానంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని అందంగా ముస్తాబు చేశారు. అదే విధంగా జనసేన, వైసీపీ ఇతర పార్టీల నాయకులు కూడా తమ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. సోమవారం ఉదయం ఆయా పార్టీల నాయకులు వారివారి కార్యాలయాల్లో కూర్చొని తమకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే కార్యకర్తలను కలిసేందుకు ఏర్పాట్లు చేశారు. అన్ని చోట్ల విందు భోజనాలు ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున పూలమాలలు, శాలువాలు కొనుగోలు చేశారు.


రాజంపేటలో ముస్తాబైన టీడీపీ కార్యాలయం




నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి


తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్‌ఐ అబ్దుల్ జహీర్

నందలూరు, డిసెంబరు 31: మండల కేంద్రంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయ కూడలిలో ఆదివారం రాత్రి ఎస్‌ఐ మహమ్మద్ అబ్దుల్ జహీర్ వాహనాల తనిఖీ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ నూతన ఆంగ్ల సంవత్సర వేడుకల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక పోలీసులు మహేంద్ర, దర్బార్, దిలీప్, రవితేజలు పాల్గొన్నారు.





భవిష్యత్తుకు గ్యారెంటీ

రాజంపేట, డిసెంబరు 31: మండల పరిధిలోని బ్రాహ్మణపల్లెలో ఆదివారం టీడీపీ నాయకులు భవిష్యత్తుకు గ్యారెంటీ బాబు ష్యూరిటీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు కొమ్మి సాంబశివనాయుడు, బూత్ కన్వీనర్ సుధాకర్, టీడీపీ రాజంపేట మండల అధ్యక్షుడు గన్నె సుబ్బనరసయ్య నాయుడుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

పుల్లంపేట, డిసెంబరు 31: బడుగు, బలహీన వర్గాలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రఘురాం అన్నారు. ఆదివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా దళవాయిపల్లె పి.వి.జి.పల్లెలో జరిగిన గ్రామ సభలో పథకాలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ వహీదా, డాక్టర్ సానె శేఖర్, ఈవోఆర్డీ ప్రకాశం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కల్యాణ పోస్టర్లు ఆవిష్కరణ

నందలూరు, డిసెంబరు 31: గోదాదేవి, మహాలక్ష్మీదేవి సమేత ప్రసన్న రంగనాథస్వామి కల్యాణ మహోత్సవ ఆహ్వాన పోస్టర్లను ఆదివారం సౌమ్యనాథస్వామి ఆలయంలో తిరుప్పావై భక్త సేవా సమితి సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 7న తోట కళ్యాణ మండపంలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

హైవేపై ప్రమాదం

- ఇరువురికి గాయాలు


కంటైనర్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

రాజంపేటటౌన్, డిసెంబరు 31: రాజంపేట మండలం చొప్పావారిపల్లె గ్రామం ప్రాంతంలోని కడప-చెన్నై హైవే రోడ్డుపై ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలయ్యాయి. రాజంపేట నుంచి అనంతపురం వెళుతున్న ఆర్టీసీ బస్సు కంటైనర్‌ను ఢీకొనడంతో బస్సులోని కండక్టర్, ప్రయాణికురాలు పద్మావతికి గాయాలయ్యాయి. వీరిని 108లో రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ మేరకు మన్నూరు పోలీసులు కేసు నమోదు చేశారు.

అనారోగ్యంతో యువకుడు మృతి


బాధిత కుటుంబ సభ్యులకు భరోసా ఇస్తున్న ముక్కా వరలక్ష్మి

ఓబులవారిపల్లె, డిసెంబరు 31: మండలంలోని మంగళంపల్లె పంచాయతీలో హరిజన వాడ గ్రామానికి చెందిన పత్తూరి హరి (24) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. కొంత కాలంగా డయాలసిస్ చికిత్స పొందుతూ ఉండేవాడు. విషయం తెలుసుకున్న సామాజిక సేవకురాలు ముక్కా రూపానందరెడ్డి భార్య వరలక్ష్మి వారి ఇంటికెళ్లి మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.





ప్రసాద్‌బాబుకు శుభాకాంక్షలు


ప్రసాద్‌బాబుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న చేనేత సంఘం నేతలు

రాయచోటిటౌన్, డిసెంబరు 31: ఆదివారం రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబును బెంగుళూరు చేనేత సంఘం నాయకులు, సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి పూలమాలలు వేసి ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

హరిజనవాడలో గజ్జల పూజ

రామాపురం, డిసెంబరు 31: మండలంలోని కల్పనాయునిచెరువు పంచాయతీ గాలంగుండ్లపల్లె హరిజనవాడలో గత 60 రోజుల పాటు కోలాటం నేర్పించి ఆదివారం రాత్రి గజ్జల పూజ నిర్వహించినట్లు భజన గురువు శివకాశి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని మహిళలు, బాలికలు ఎంతో ఉత్సాహంగా కోలాటాలు నేర్చుకోవాలనే ఉద్దేశ్యంతో 60 రోజుల పాటు శిక్షణ ఇచ్చి ఆదివారం రాత్రి గజ్జల పూజ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఆ గ్రామ నాయకులు వెంకట్రామిరెడ్డి, వైస్ ఎంపీపీ బాబు, నాగరాణిలు హాజరై గురువులకు శాలువా కప్పి పూలమాల వేసి అభినందించారు. అనంతరం వచ్చిన గ్రామస్తులకు గురువులతో పాటు శిక్షణ పొందిన బాలికలు, మహిళలు వారిని శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి గ్రామ మహిళలు, బాలికలు, గ్రామస్తులు పాల్గొన్నారు.







